మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 15-10-2025 | సంపుటి : 14 | సంచిక :129 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 15-10-2025 | Volume :14 | Issue:129 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## జూబ్లీహిల్స్‌లో భారీగా దొంగ ఓట్లు..

## సీఈఓకు కేటీఆర్ ఫిర్యాదు




**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఎన్నికల అక్రమాలకు పాల్పడుతోందని మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికల్లో ఎలాగైన గెలవాలని కాంగ్రెస్ అన్ని అడ్డగోలుదారుల్లో ప్రయత్నాలు చేస్తుందన్నారు. మొత్తం రాష్ట్ర మంత్రులంతా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో చేరి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ఎన్నికల ప్రధాన అధికారి సీఈవోకు కేటీఆర్ వినతిపత్రం అందజేశారు. నామినేషన్ ప్రక్రియను పూర్తి చేసే ముందు మోసపూరిత ఓట్లను తొలగించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు ఎన్నికల సంఘాన్ని కోరారు, లేకుంటే న్యాయం కోసం కోర్టులను ఆశ్రయిస్తుంది తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ఒక్కో వ్యక్తికి రెండు, మూడు ఓటర్ ఐడీ కార్డులు ఉన్నాయని.. ఒకే అడ్రస్‌తో ఒక్కొక్కరు మూడు, నాలుగు పేర్లు నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. ఒకే వ్యక్తికి అక్షరాలను మార్చి అనేకసార్లు ఓటర్లుగా నమోదు చేయించినట్టు చెప్పుకొచ్చాడు. ఈ వివరాలన్నీ ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ నుంచి తీసుకున్నవేనని తెలిపారు.

ఒక వైపు జాతీయస్థాయిలో రాహుల్‌గాంధీ ఓటు చోరీ అంటుంటే ఇక్కడ కాంగ్రెస్ మాత్రం దొంగ ఓట్లతో గెలిచే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక..

# బయటపడ్డ బోగస్ ఓట్లు







**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బోగస్ ఓట్లు కలకలం రేపుతున్నాయి. వెంగళరావు నగర్‌లో నకిలీ ఓట్లు బయటపడ్డాయి. బూత్ నంబర్ 125లో 27 బోగస్ ఓట్లు ఉన్నట్లు ఎలక్షన్ కమిషన్ అధికారులు గుర్తించారు. ఒకే ఇంట్లో ఒకే వ్యక్తికి 3 ఓట్లు ఉండడంతో బోగస్ ఓట్ల బాగోతం బయటపడింది. దీంతో ఎన్నికల అధికారులకు ఇంటి యజమాని ఫిర్యాదు చేశాడు. తనకు తెలియకుండానే తన ఇంటి నెంబర్‌పై గుర్తుతెలియని వ్యక్తులు ఓటర్ కార్డులు పొందారని ఇంటి యజమాని చెబుతున్నాడు. ఇంటి ఓనర్ ఫిర్యాదుతో వెంటనే ఎలక్షన్ కమిషన్ అధికారులు విచారణ చేపట్టారు. బోగస్ ఓట్లు బయటపడటంతో వెంగళరావు నగర్ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఓట్లు చోరీ అవుతున్నాయంటూ కాలనీవాసులు మండిపడుతున్నారు. కాగా.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో దొంగ ఓట్లు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. మొన్న యూసఫ్‌గూడలో దొంగ ఓట్లు బయటపడగా.. తాజాగా వెంగళరావు నగర్‌లో బోగస్ ఓట్ల బాగోతం బయటకొచ్చింది. వెంగళరావు నగర్‌లో ఒకే ఇంట్లో 27 ఓట్లు బయటపడగా.. వారిలో ఒక ఓటరు మాత్రమే ఆ ఇంట్లో నివసిస్తున్నాడు. మిగిలిన వారు ఎవరో కూడా తమకు తెలియదని యజమాని చెబుతున్నాడు. ఓనర్ భార్య మరణించడంతో ఆ ఇంట్లో యజమాని ఒక్కరే నివాసం ఉంటున్నాడు. ఓటర్ల జాబితాలో ఉన్న వారు ఎవరూ కూడా తమకు సంబంధించిన వారు కాదని, వాళ్లు ఎవరో కూడా తనకు తెలియదని ఇంటి యజమాని చెబుతున్నాడు. ఈ క్రమంలో దొంగ ఓట్లు ఎక్కడి నుంచి వచ్చాయనే దానిపై ఎన్నికల అధికారులు విచారణ చేపట్టారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్

## వివాదాస్పద వ్యాఖ్యలు..



**హైదరాబాద్, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ రాష్ట్ర బీజేపీలో మరోసారి అంతర్గత విభేదాలకు అగ్గి రాజుకుంటోంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి తన మాటల తూటలు వదిలారు. 'కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు..? జూబ్లీహిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ని గెలిపిస్తారా, కాంగ్రెస్‌ని గెలిపిస్తారా సోషల్ మీడియాలో మీకు జనాలు క్వశ్చన్ అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉంది.' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.'మీరు భారీ ఓట్లతోని ఓడిపోతే కేంద్ర అధికారులకు మల్లా మీ ముఖం ఎట్లా చూపెడతారు.. కొద్దిగా ఆలోచన చేసినారా మా సారు. ప్రతి ఒక్క పార్లమెంట్లో, ప్రతి ఒక్క నియోజకవర్గంలో, ప్రతి ఒక్క డివిజన్లో మేలు చేసే అలవాటు ఉన్నది. ఇవాళ మీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే చాలామంది మీ మేలు కోసం ఎదురుచూస్తున్నారు. నా జిల్లాని సర్వనాశనం చేసి నన్ను బయటికి పంపించారు మీరు కూడా ఏదో ఒక రోజు వెళ్తారు పక్కా.' అంటూ.. రాజాసింగ్ మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. అయితే గతంలో కూడా వీరిద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగిన విషయం తెలిసిందే.

## మాగంటి సునీతకి బీఫాం అందజేసిన కేసీఆర్



2 లో

# మంత్రుల మధ్య విభేదాలు..

## స్పందించిన మంత్రి ఉత్తమ్



**నల్గొండ, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్)** ఇరిగేషన్ శాఖ లో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన శాఖ, తన జిల్లా అభివృద్ధి పనులపై తాను ఫోకస్ పెట్టానని వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని.. విబేధాలు లేవని క్లారిటీ ఇచ్చారు. ఇవాళ(మంగళవారం) ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తన శాఖలో బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని.... ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానని చెప్పుకొచ్చారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఉద్ఘాటించారు. కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రాలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. బనకచర్ల, ఆల్మట్టిపై తాము నిబంధనల ప్రకారం ఫైట్ చేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే తాము మహారాష్ట్ర వెళ్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.కేసీఆర్ పదేళ్లలో చేసింది ఏమీలేదని ఆక్షేపించారు. కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా... భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని నొక్కిచెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం రూ.25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## బీఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఫైర్

**వరంగల్, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్)** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ(మంగళవారం) వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతలు కలిసి స్థానిక ఎన్నికలని అడ్డుకున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి 42శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని.. తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిపి ఆమోదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం రూ.200 కోట్ల నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందని ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకి భూమి పూజ చేస్తామని వివరించారు. అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు అందించామని స్పష్టం చేశారు. త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.



# మాది న్యాయబద్ధమైన కోరిక..

## 42శాతం రిజర్వేషన్‌పై పీసీసీ చీఫ్



**న్యూఢిల్లీ, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్)** తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42% రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. 42% కోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు.పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్

2 లో

# మాది న్యాయబద్ధమైన కోరిక.. 42శాతం రిజర్వేషన్‌పై పీసీసీ చీఫ్

మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి (ఈనెల 16) కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు.హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42% రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు. తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ ఈరోజు (మంగళవారం) భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. మాగంటి సునీతకి బీఫాం అందజేసిన కేసీఆర్

హైదరాబాద్, అక్టోబరు14: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కు ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఇవాళ(మంగళవారం) బీఫాం అందజేశారు. ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.40లక్షల చెక్కును అందజేశారు గులాబీ బాస్. ఈరోజు ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్‌లో మాగంటి సునీత కుటుంబ సభ్యులతో వెళ్లి కలిశారు. అనంతరం గులాబీ బాస్‌తో పలు కీలక అంశాలపై చర్చించారు మాగంటి సునీత. ఈ సందర్భంగా సునీత గెలవాలని ఆకాంక్షించారు కేసీఆర్. అయితే, రేపు(బుధవారం) సాదాసీదాగా నామినేషన్ దాఖలు చేయనున్నారు మాగంటి సునీత. ఈనెల 19వ తేదీన భారీ ర్యాలీతో రెండో సెట్ నామినేషన్ వేయనున్నారు మాగంటి సునీత.

కాగా, ఇప్పటికే మాగంటి సునీతకి మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రచారం చేస్తున్నారు. కాగా, 2023 ఎన్నికలో బీఆర్ఎస్ తరఫున జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా మాగంటి గోపీనాథ్ గెలుపొందారు. అనారోగ్య కారణాలతో గోపీనాథ్ మృతిచెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ క్రమంలో గోపీనాథ్ భార్య మాగంటి సునీతకి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. ఆమె గెలుపు కోసం గులాబీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నాయి.

# ట్రాక్టర్ ఢీకొని ఆరు గొర్రెల మృతి



**తిరుమలగిరి అక్టోబర్ 14 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో మంగళవారం సాయంత్రం ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఆరు గొర్రెల మృతి, ఇసుక ట్రాక్టర్ అతివేగంగా నడపడం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందని గ్రామ ప్రజలు తెలిపారు ఈ సంఘటనలో సుమారు లక్ష రూపాయల మేరకు నష్టం జరిగినట్లు ప్రజలు చెప్పారు

# బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని నందారం నరసింహా గౌడ్ తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం నిర్మించిన గూడెం మహిపాల్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** -బీరంగూడలో ముదిరాజ్ మహిళా భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందన తెల్లిపినా నందారం నరసింహ గౌడ్ అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జ్ఞాపకార్థం తన తండ్రి నందారం మల్లయ్య గౌడ్ జ్ఞాపకార్థం సొంత నిధులతో నిర్మించిన ముదిరాజ్ మహిళా భవనాన్ని మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలోని ముదిరాజుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముదిరాజులకు సముచిత ప్రాధాన్యత అందిస్తున్నామని తెలిపారు

తండ్రి జ్ఞాపకార్థం భవనాన్ని నిర్మించడం పట్ల నరసింహ గౌడ్ ని ఆయన అభినందించారు హాజరైన అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు కార్యకర్తలు

# కార్పొరేటర్లతో కలిసి మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కు శంకుస్తాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ లో రూ.1 కోటి 68 లక్షల 45 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న మైనారిటీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను మంగళవారం ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా పాల్గొని కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,హమీద్ పటేల్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ%ా% మైనారిటీ ప్రజల సౌకర్యార్థం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సిఎమ్ రేవంత్ రెడ్డి మైనార్టీ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు అని, అనేక సంక్షేమ పథకాలతో అలరిస్తున్నారని తెలిపారు. లక్షలు పెట్టి ప్రైవేట్ ఫంక్షన్ హాల్స్‌ను ఆశ్రయించకుండా అతి తక్కువ ఖర్చుతో పేద మధ్య తరగతి,మైనారిటీ ప్రజలు శుభకార్యాలు చేసుకునేందుకు ఉపయోగపడుతుని అన్నారు.నాణ్యత ప్రమాణాల తో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, మైనారిటీ సోదరులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 1 కోటి 45 లక్షల రూపాయలతో వరద నీటి కాలువ నిర్మాణం పనులకు పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో రూ.1 కోటి 45 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్డు వరద నీటి కాలువ నిర్మాణం పనులకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ,మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీ ల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కై గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేశారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్



సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కైదమ్మ కుంట చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 చెరువులను సుందరీకరిస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మంగళవారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువులను సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునరుజ్జీవనంలో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువులలో మురుగు నీరు కలవకుండా ఇరిగేషన్ అధికారులు గతంలో యుజిడి పైప్ లైన్ చేపట్టడం జరిగింది. ప్రభుత్వం, పరిశ్రమలు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్థవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగల దో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణ నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, అక్తర్ ,సుదేశ్ సీఎస్ఆర్ ఐటి సంస్థ ప్రతినిధులు చైతన్య ,రాము కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ సాగర్ కు బి.యన్.రెడ్డి పేరు పెట్టాలి.. ప్రజా సంఘాల డిమాండ్

**తిరుమలగిరి అక్టోబర్ 14 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి**తిరుమలగిరి మండల కేంద్రంలో శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణానికి. బి ఎన్ పేరు పెట్టాలనీ సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కొత్తగట్టు మల్లయ్య తుంగతుర్తి మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య సీనియర్ కళాకారులు సీనియర్ కళాకారులు జోగునూరు సుందర్రావు పోరెల్ల లక్ష్మణ్ సిపిఎం పార్టీ తిరుమలగిరి మండల నాయకులు బూర్గుల ప్రభాకర్, పూలే అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కవి గాయకుడు ఈదురు వీర పాపయ్య సిపిఐ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి ఎల్లంల యాదగిరి సీనియర్ కళాకారులు కందుకూరి కాంతయ్య తదితరులు ప్రభుత్వాన్ని కోరారు , ఆదివారం తుంగతుర్తిలో పి జరిగిన ఆర్డిఆర్ సంతాప సభలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ రెండో దశ నిర్మాణానికి రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరు నామకరణం చేయాలని మారక సభలో సీఎం తో చెప్పడం వెంటనే సంతాప సభలో మాట్లాడుతూ ఆర్డిఆర్ పేరు శ్రీరామ్ సాగర్ రెండో దశ కాల్వకు నామకరణం చేసి 24 గంటల్లో జీవో విడుదల చేపిస్తానని చెప్పారు ఈరోజు జీవో విడుదల అయింది దాన్ని వెంటనే వెనక్కి తీసుకొని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల కోరిక మేరకు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామకరణం చేయాలని ప్రజలు ప్రజాతంత్ర వాదులు కవులు కళాకారులు మేధావులు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాసులంతా అన్ని పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో కూడా 50 సంవత్సరాలు పైబడి ఉన్నవారు భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు



పెట్టాలని వారంతా కోరుకుంటున్నారు లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి అసెంబ్లీని ముట్టడించి సీఎం గారు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరిస్తూ నాగారం మండలంలోని భీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రాంగణం దగ్గర ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనేక పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు. వర్ధన్నపేట ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**నమస్తే హైదరాబాద్ :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజక వర్గం, వర్ధన్నపేట మండల కేంద్రంలో విలేఖర్లతో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ...పత్తి రైతు సోదరులకు ఒక విజ్ఞప్తి చేశారు. 2025- 26 సంవత్సరమునకు గాను ప్రభుత్వ కనీస మద్దతు ధర రూ. 8110 /- లుగా నిర్ణయించనైనది.రైతు సోదరులు తమ పత్తి సరుకును ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ వారికి అమ్ముటకు గాను జిన్నింగ్ మిల్లుకు తీసుకు వచ్చే ముందే వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా పత్తి పంట వేసినట్లు నమోదు తప్పని సరిగా చేసుకోవలెను. తర్వాత సీసీఐ వారి కిసాన్ యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకొని రాగలరు.స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన వారి కాటన్ మాత్రమే సీసీఐ వారు కొనుగోలు చేయడం జరుగుతుంది.అలాగే పత్తిని బాగా అరబెట్టి తేమ శాతం 12 % లోపు ఉండే విధంగా చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకుని తీసుకురాగలరు. ఇలా తీసుకువొచ్చిన వారికి సరైన మద్దతు ధర లభిస్తుంది. పత్తి తేమ శాతం 8 నుండి 12 % లోపు ఉండవలెను. 8 శాతం కన్నా ఎక్కువగా ఉంటే ఒక్కో శాతం పెరిగే కొద్దీ క్వింటాలుకు రూ. 81 రూపాయలు తగ్గును. 12 శాతం కన్నా ఎక్కువగా ఉన్న పత్తిని సీసీఐ వారు కొనుగోలు చెయ్యరు. తదుపరి జిన్నింగ్ మిల్లుకు వచ్చేటపుడు రైతు వెంట ఆధార్ కార్డ్ జీరాక్స్ , పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్ మరియు ఆధార్ కార్డుకు లింక్ అయిన సెల్ నంబర్ వెంట తెచ్చుకోగలరు. ఆధారుతో అనుసందానం అయిన బ్యాంకు నందు మాత్రమే మీ యొక్క పత్తి అమ్మిన డబ్బులు జమచేయబడును కావున రైతులు గమనించగలరు.

రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోళ్ల సంబంధిత సేవలకై ఫోన్ నెంబర్ 18005995779 మరియు వాట్సప్ చాట్ సేవలకై 8897281111 లను వినియోగించుకోగలరని రైతులకు



విజ్ఞప్తి చేస్తున్నాము.

రైతులు తాము ఆరు కాలం కష్టపడి పండించిన పత్తిని మధ్యధళారులకు అమ్ముకొని మోసపోకుండా సీసీఐ కొనుగోలు కేంద్రం వద్ద మాత్రమే అమ్ముకొని మద్దతు ధర పొందగలరని కోరనైనది.

# పోలీస్ జాగృతి కళ బృందం చే గ్రామ ప్రజలకు అవగాహన







**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** జాగృతి పోలీస్ కళాబృందం వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు. దేవరుప్పుల మండలం రామరాజు పల్లి గ్రామంలోని రాత్రి 7:15 గంటల నుంచి 10 గంటలకు వరకు పోలీస్ జాగృతి కళాబృందం ఆధ్వర్యంలో. మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా. ఏ ఎస్సైఐ సదానందం మాట్లాడుతూ. పోలీస్ కళాబృందం వారిచే యువకులకు గంజాయి డ్రగ్స్ గుట్కా మత్తుపదార్థాలు బారిన పడవద్దని గంజాయి అమ్మిన సేవించిన 8712584473 మొబైల్ నెంబర్ కు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని చెప్పారు. సైబర్ నేరాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని. కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. నేరాల అదుపునకు ప్రధాన చౌరస్తాలా వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందన్నారు. బాల్య వివాహాలు మూఢనమ్మకాలు నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు కళాజాతి బృందం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో, కళాబృందం ఇంచార్జ్ వుమెన్ ఏఎస్ఐ నాగమణి. సభ్యులు హెచ్ సి ఎస్ మిలియమ్. వెంకటేశ్వర్లు. పీసీ ఫుల్ సింగ్, హెచ్ జి ఎస్ శ్రీనివాస్, నారాయణ,విక్రం,రాజు, చిరంజీవి, తదితరులు, పాల్గొన్నారు,

# వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు




**తిరుమలగిరి అక్టోబర్ 14 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం తిరుమలగిరి మండలం ఈదులపరె తండా వెలిశాల ఎక్స్ రోడ్డు వద్ద నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నాక బందీలో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా భద్రత కల్పించడం కోసం మంగళవారం నాడు నాకాబంది కార్యక్రమం నిర్వహించామనీ తెలిపారు దీని ముఖ్య ఉద్దేశము ఎఫెక్టివ్ మరియు విజువల్ పోలీసింగ్. అక్రమ రవాణా పై నిఘా ఉంచడం.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.

అనుమానితులను గుర్తించాలీ పేలుడు సామాగ్రి, మారణాయుధాలు తరలింపు పరిశీలించాలి. గంజాయి లాంటివి ఏమైనా తరలిస్తున్నారా గుర్తించాలి.గంజాయి రవాణా చేసిన వ్యక్తులు మళ్లీ సంచరిస్తున్నారా గుర్తించాలి.

రేషన్ బియ్యం తరలింపు. పశువులు అక్రమ రవాణా గుర్తించాలనీ చెప్పారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు


# కడవెండిలో కామ్రేడ్ రేణుక జయంతి వేడుకలు

కామ్రేడ్ రేణుక చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామస్తులు

భూమి మీద అక్షరం ఉన్నంతకాలం తమ బిడ్డ బతుకే ఉంది తండ్రి సోమయ్య తల్లి జయమ్మ

కామ్రేడ్ లాల్ సలామంటూ ఘనంగా నివాళులర్పించిన గ్రామస్తులు





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన కామ్రేడ్ రేణుక స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామస్తులు. భారత విప్లవోద్యమంలో, విప్లవ సాహిత్యంలో తనదైన ముద్ర వేసిన గుముడవెల్లి రేణుక 55వ జయంతి వేడుకలు ఆమె స్వస్థలం కడవెండి గ్రామంలో, వారి పెదనాన్న గుముడవెల్లి లక్ష్మీనరసయ్య ఇంటి ఆవరణలో జరిగాయి. ఈ సందర్భంగా,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు గ్రామవాసులు పంతం అచ్చయ్య, కాడబోయిన స్వామి, కాశబోయిన యాకయ్య తదితరులు రేణుకకు నివాళులు అర్పించారు. ఈ ఏడాది మార్చ్ 31న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన ‘ఎన్‌కౌంటర్’లో రేణుక మరణించారన్నది విదితమే. మిడ్కో, దమయంతి లాంటి అనేక కలం పేర్లతో రేణుక రాసిన సాహిత్యాన్ని ఇటీవలే విరసం మూడు సంపుటాలుగా ప్రచురించింది. ఆమె మృతి చెందిన తర్వాత మొదటిసారి జరిగిన జయంతి సందర్భంగా ఆమె స్మారక స్తూపానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య స్మారక స్తూపం ముందు ఆడుతూ, పాడుతూ పెరిగి పెద్దయిన రేణుక, తిరుపతిలో లా చదువుతూ, విప్లవ రచయిత్రిగా, ఉద్యమకారిణిగా ఎదిగిన క్రమాన్ని గ్రామస్థులు, కుటుంబసభ్యులు గుర్తు చేసుకున్నారు. భూమ్మీద అక్షరం ఉన్నంత కాలం తమ బిడ్డ బతికే ఉంటుందని తండ్రి సోమయ్య, తల్లి జయమ్మ అన్నారు. తదితరులు,పాల్గొన్నారు,

# సదుపాయాలకు నోచుకోని కాజీపేట పట్టణ ప్రభుత్వ వైద్యశాల




**కాజీపేట అక్టోబర్ 14 నమస్తే హైదరాబాద్** కాజీపేట పట్టణంలో మున్సిపల్ కాంప్లెక్స్ లో పేరుకు మాత్రం ఒక వైద్యశాల ఉన్నది. కానీ, డాక్టర్ గది లేదు, నర్సింగ్ గది లేదు, సరిపడా ఎక్విప్మెంట్స్ లేవు, డ్రెస్సింగ్ రూమ్ లేదు, వైద్యం చేసిన అనంతరం చేతులు కడుక్కోవడానికి కూడా నీటి సదుపాయం లేదు, కనీస అవసరాలకు టాయిలెట్స్ కూడా లేవు, వార్డ్ బాయ్ నియామకం ఖాళీగా ఉన్న నియమించలేదు, కనీసం సరైన బోర్డు కూడా లేదు, ఏ ఒక్క సదుపాయాలు లేకపోయినా డాక్టర్ ఐదు మంది సిబ్బందితో కలిసి ఒక్క గదిలోనే పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. 2017లో మొదలైన ఈ వైద్య సేవలు మొదట్లో పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి ఎక్కువగా వచ్చేవారు. అప్పుడున్న మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని పలుమార్లు ప్రకటనలు చేసినప్పటికీ ఎక్కడ వేసిన గోంగలే అక్కడే లాగ ఏ చిన్న పని కూడా మొదలు కాలేదు. అయినప్పటికీ నిత్యం ప్రతిరోజు సుమారు 40 నుండి 50 మంది పేదలు వైద్యం కోసం మరియు ఐదు సంవత్సరాలు లోపు చిన్నపిల్లలను తీసుకొని బాలింతలు ఈ ఆరోగ్య కేంద్రానికి వస్తూనే ఉంటారు. ఇందులో పని చేసే సిబ్బంది అంతటి ఇరుకైన గదిలోనే రోగులను శ్రద్ధతో చికిత్సలు అందించి వారికి ఔషధాలు కూడా అందిస్తుంటారు. ఇప్పటికైనా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశాఖ అధికారులే గాని, జిల్లా అధికారులే కానీ, శ్రద్ధ వహించి వైద్యశాలకు కావలసిన వసతులు కల్పించాలని పేద ప్రజలకు ఇంకా మెరుగైన వైద్యం అందేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యశాలకు కావలసిన వసతులను వెంటనే కల్పించాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజల కోసం పనిచేస్తాం

## మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) :**పాలకుర్తి నియోజకవర్గానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషితో తాండలకు, గూడలకు 24 కోట్ల 30 లక్షల రూ, బీటీ రోడ్లు మంజూరు పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి. పాలకుర్తి నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధి అంశాలపై పలు ప్రతిపాదనలు సమర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆప్యాయంగా స్వాగతిస్తూ, చెల్లమ్మ, బాగున్నావా అని స్నేహపూర్వకంగా పలకరించారు. అనంతరం ఇటీవల పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థన మేరకు వివిధ మండలాల్లోని తాండాలు, గూడాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని తెలిపారు. దానికి సంబంధించిన ?24 కోట్ల 30 లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ ఉత్తర్వులు (జీ.ఓ)ను మంత్రి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు. గతంలో 6 కోట్లు రూ, తో కుడితే మొత్తం 30కోట్ల 30 లక్షల రూ, పాలకుర్తి నియోజకవర్గానికి అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంత్రి కి సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మా నియోజకవర్గంలోని గిరిజన ప్రాంతాలకు ఇది అభివృద్ధి మార్గం ప్రారంభం. ఈ నిర్ణయం వల్ల తాండాల ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయి, రవాణా సౌలభ్యం ఏర్పడుతుంది అని పేర్కొన్నారు.

అదే సందర్భంలో, ఎమ్మెల్యే గారు పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాల్లో బంజారా భవనాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని మంత్రి అభ్యర్థించారు. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. పాలకుర్తి నియోజకవర్గంలో గిరిజనులు అత్యధికంగా ఉన్నారు. వారి సామాజిక, సాంస్కృతిక అవసరాల దృష్ట్యా తాండాలు, గూడాలను మరింత అభివృద్ధి చేసేందుకు బంజారా భవనాలను మంజూరు చేస్తాను అని హామీ ఇచ్చారు.

ఈ నిర్ణయం నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి పట్ల కొత్త ఉత్సాహం నెలకొంది. గిరిజన ప్రాంతాల్లో సౌకర్యాల పెంపు, రోడ్ల నిర్మాణం, సామాజిక మౌలిక వసతుల కల్పన వంటి అంశాల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నిరంతర కృషి మరోసారి స్పష్టమైందని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు.

# కమిషనర్ చాహత్ బాచ్ పై నిమర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ విజయ శ్రీ సయ్యద్ రజాలి



**కాజీపేట (నమస్తే హైదరాబాద్ ):** జి డబ్ల్యు ఎం సి నగర్ కమిషనర్ చాహత్ బాచ్ పైని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి మర్యాదపూర్వకంగా కలిసి రానున్న దీపావళి పండగ సందర్భంగా హిందూ స్మశాన వాటికలో మరియు క్రిస్టియన్ సమాధులు ఆల్సోల్స్ డే రోజున ఎలక్ట్రిక్ లైటింగ్స్ ఏర్పాటు చేయాలని అలాగే డివిజన్లో పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ లను పూర్తి చేయాలని కోరడం జరిగింది దీనికి కమిషనర్ సనుకులంగా స్పందిస్తూ అతి త్వరలో కమిటీ హాల్ లను పూర్తి చేస్తామని దీపావళి మరియు ఆల్సోల్స్ డే రోజున విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

# వంగ పహాడ్ గ్రామంలో కరంట్ షాక్ తో మృతి చెందిన కూలీ జక్కుల రాజు..న్యాయం చేయాలని కుటుంబ సభ్యుల డిమాండ్



**నమస్తే హైదరాబాద్ ):**గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పరిధిలోని హసన్ పర్తి మండలం వంగ పహాడ్ గ్రామానికి చెందిన పొలం యజమాని సముద్రాల సమ్మయ్య పొలంలో పనివుందని కూలీలను మాట్లాడుకొని పొలంకు పంపగా ఒక కూలీ జక్కుల రాజు పొలం యజమాని అడవి పందుల కోసం అమర్చిన విద్యుత్ వైరులు తాకి అక్కడిక్కడే సోమవారం మృతి చెందారు. మృతునికి భార్య జక్కుల భాగ్యలక్ష్మి,ఇద్దరు కుమార్తెలు ప్రియాంక,కీర్తి, వృద్ధ తల్లిదండ్రులు వున్నారు.మృతుని కుటుంబ సభ్యులు,బంధువులు పొలం యజమాని ఇంటి ముందు న్యాయం చేయాలని ఆర్తనాదాలు చేస్తున్నారు.పొలం యజమాని సమ్మయ్య ఇంటికి తాళం వేసుకుని కుటుంబ సభ్యులతో పరారీలో ఉన్నారు.

## త్వరలో ఉప్పల్ నియోజకవర్గం బీసీ జేఏసీ ఏర్పాటు చేస్తాం: బీసీ జేఏసీ నేతల వెల్లడి



**ఉప్పల్, అక్టోబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** 42% బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం అన్యాయమని తమ అసంతృప్తిని తెలియజేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర స్థాయిలో ఏర్పాటైన జేఏసీకి అనుబంధంగా చిలుకనగర్ లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశము చిలుకనగర్ లోని నెర్ధం బ్యాంక్ ట్ హాల్లో నిర్వహించడం జరిగింది. పలువురు వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగంలో రిజర్వేషన్లపై పరిమితులు విధించలేదని,స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి బీసీల బతుకులు మరలేదని, బీసీల బతుకులు మారాలంటే జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారంలో మెమెంతో, మాకంత వాటా కావాలని, బీసీల భవిష్యత్ తరాల కోసం ఎంతటి పోరాటానికి అయిన సిద్ధం కావాలని, ఇదే సరైన తరుణమని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో 42% బీసీల రిజర్వేషన్ల సాధన కోసం ఏర్పాటైన కార్యాచరణ సమితి (జేఏసీ) కి అనుబంధంగా చిలుకనగర్ బిసి - జేఏసీ, 36 మంది సభ్యులతో ఏర్పాటు చేశామని, ఉప్పల్ నియోజకవర్గంలోని మిగితా తొమ్మిది డివిజన్లలో ఇదే విధంగా కమిటీలను వేస్తామని ఉప్పల్ నియోజకవర్గం జేఏసీ నాయకులు, నెర్ధం భాస్కర్
గౌడ్,9948964536 దేవసాని బాలచందర్,098854 56388 అంబటి జగదీష్ ముదిరాజ్ తెలియచేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర కార్యచరణ సమితి ఇచ్చిన కార్యక్రమాలను, ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టి, 42% రిజర్వేషన్లు సాధించే వరకు ఈ పోరాటం ఆగదని తెలియజేశారు.

## బీసీ గురుకుల బాలికల ప్రిన్సిపాల్ ఇష్టారాజ్యం....అడ్డగోలుగా బిల్లులు డ్రా...!

**నమస్తే హైదరాబాద్ :** చికెన్, మటన్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కు దామరచర్ల (శ్రీనివాస్ నగర్) బీసీ గురుకుల బాలికల ప్రిన్సిపల్ ఇష్టారాజ్యంఇప్పటికే రూ. 15 లక్షలు సొంత ఖాతాలోకి జమ చేసుకున్నట్లు ఆరోపణలు నల్గొండ జిల్లా దామరచర్ల (శ్రీనివాస్ నగర్) లో గత ప్రభుత్వంలో ప్రారంభమైన బీసీ బాలికల గురుకుల పాఠశాల అక్రమాలకు కేరాఫ్ గా మారింది. విద్యార్థులకు పౌష్టిక ఆహారం ఇస్తూ నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన బీసీ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ కు అక్రమ ఆదాయానికి వనరుగా మారింది. మెనూ ప్రకారం వారానికి నాలుగు పర్యాయాలు చికెన్, రెండు సార్లు మటన్ అందించాల్సి ఉంది. అయితే విద్యార్థులకు చికెన్ ఇస్తూ మటన్ ఆహారంగా ఇచ్చినట్లుగా బిల్లులు పెట్టీ ... అసలు కొన్నిసార్లు ఫేక్ మటన్, చికెన్ బిల్లులతో లక్షల్లో డ్రా చేశారు. ఈ అక్రమ బిల్లుల వ్యవహారంలో ప్రిన్సిపల్ ప్రధాన పాత్ర అని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

12 మటన్ బిల్లుల్లో సుమారు 8 ఫేక్ బిల్లులతో లక్షల్లో డ్రా...!

మిర్యాలగూడ మండల పరిధి శ్రీనివాస్ నగర్ లో ఏర్పాటు చేసిన (దామరచర్ల) బీసీ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులకు జనవరి 2వ తేదీ నుంచి ఏప్రిల్ 22 వరకు సుమారు 12 పర్యాయాలు మటన్ ఆహారంగా ఇచ్చినట్లుగా బిల్లులను కాంట్రాక్టర్ నుంచి తెప్పించగా అందులో సుమారు 8 ఫేక్ మటన్ బిల్లులతో లక్షల్లో బిల్లులు డ్రా చేసి ప్రిన్సిపల్ తన ఖాతాల్లో జమ చేసుకున్నట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేజీ మటన్ రూ. 670 కాగా ఒక్కో బిల్లు రూ. ఆ రోజు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా రూ. 40, 200, 53 వేలు ఖర్చు చేస్తున్నారు. కాగా జనవరి 9న, ఫిబ్రవరి 17న, మార్చి 1, 9, 27, ఏప్రిల్ 2, 8, 16వ తేదీల్లో మటన్ ఇవ్వకుండా బిల్లులను మాత్రమే చూపి బీసీ సొసైటీ నుంచి అక్రమంగా బిల్లులను డ్రా చేసినట్లు తెలుస్తోంది. మెనూ ప్రకారం నెలకు రెండు(15 రోజులకు ఒకసారి) పర్యాయాలు మటన్, నాలుగు సార్లు చికెన్(వారానికి ఒకసారి) అందించాలి. అయితే వారంలో రెండుసార్లు, ఒక్కోసారి రెండ్రోజులకే చికెన్ అందిస్తున్నట్లుగా బిల్లులను కాంట్రాక్టర్ల నుంచి తెప్పించుకొని బిల్లులను డ్రా చేయడం గమనార్హం. అక్రమ బిల్లుల వ్యవహారం ప్రశ్నిస్తే వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం

కాంట్రాక్టర్లు, ప్రిన్సిపల్ కుమ్మక్కు...!

అయితే బీసీ గురుకుల బాలికల పాఠశాలకు మటన్, చికెన్ అక్రమ బిల్లుల వ్యవహారంలో ప్రిన్సిపల్, సదరు మటన్, చికెన్ సరఫరా కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఈ అక్రమ బిల్లుల దందాను గుట్టుగా నడుపుతున్నట్టు తెలుస్తోంది. మెనూ ఒక విరుద్ధంగా మటన్, చికెన్ ఫేక్ బిల్లులను ఇస్తున్నందుకు వచ్చిన డబ్బులో కాంట్రాక్టర్లకు సదరు ప్రిన్సిపల్ 15 నుంచి 20 శాతం ముట్ట చెబుతున్నట్లు ప్రచారం సాగుతోంది.

అక్రమాల బాగోతం ఇలా...!

మార్చి 5, 17వ తేదీన మటన్ కొనుగోలు చేసిన బిల్లులను తెప్పించినప్పటికీ బీసీ సొసైటీలో మార్చి 1, 5, 19వ తేదీల్లో మటన్ పిల్లలకు ఆహారంగా ఇచ్చినట్లు నమోదు చేయటం ఈ అక్రమాల భాగోతానికి నిదర్శనంగా కనిపిస్తోంది. మార్చి 17న బీసీ సొసైటీకి మటన్ పెట్టినట్లుగా ఆన్ లైన్ లో నమోదు చేసి ఆరోజు 13,363 లతో పిల్లలకు చికెన్ పెట్టినట్లు బిల్లులు ఉండటం విశేషం. అదేవిధంగా గైర్హాజరైన ఉద్యోగులకు పూర్తి అటెండెన్స్ వేసి వేతనంలో 50 శాతం పంచేసుకున్నట్లుగా ప్రిన్సిపల్ పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. మటన్, చికెన్ అక్రమ బిల్లులు, ఇతర అవినీతి చర్యలతో ఇప్పటికే వ ప్రిన్సిపల్ సుమారు రూ. 15 లక్షలను తన ఖాతాలో వేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

బీసీ గురుకుల బాలికల పాఠశాల నిర్వహణ తీరుపై, ప్రిన్సిపల్ అక్రమాలపై పూర్తిస్థాయిల విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మటన్ అందించాలని ఆ స్థానంలో చికెన్ వడ్డించకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారానికి ఊపందించిన మాధవరం కృష్ణారావు.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలోకూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పార్టీ నాయకుడు రగిడి లక్ష్మారెడ్డి తో కలిసి ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ

జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో జరిగిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను గుర్తుంచుకొని ఓటు వేస్తారని నాకు నమ్మకం ఉంది.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ప్రతి ఇంటికి, ప్రతి హృదయానికి చేరాలి అని పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది.ప్రజలు మళ్లీ కాంగ్రెస్ మాటలను నమ్మే పరిస్థితి లేదు. అతను మహిళలని ?4,000 పెన్షన్ పొందుతున్నారా అని ప్రశ్నించారు. సమాధానం అందరికీ తెలిసిందే అని ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్ విత్తిన అభివృద్ధి విత్తనాలే ఈరోజు తెలంగాణలో ఫలితాలుగా కనిపిస్తున్నాయి. నిజాయితీగా పనిచేసే నాయకత్వం మాత్రమే రాష్ట్ర భవిష్యత్తును రక్షించగలదు. అని ఆయన అన్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యువజన విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 2001 కాజీపేట పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం మరియు రజితోత్సవ వేడుకలు






**కాజీపేట్ ,అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్) :** రైల్వే మిక్స్డ్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం కాజీపేట కు చెందిన 2001వ సంవత్సరము పదో తరగతి " బి" సెక్షన్ కు చెందిన నాటి విద్యార్థులంతా తమ పాఠశాల ప్రాంగణంలో సమావేశమై, నాటి పాత తరగతి గదులను, ఆట స్థలములను, కాకతీయ కళా వేదికను సందర్శించి తమ పాత మధుర స్మృతులను, అనుభవాలను, చిలిపి చేష్టలను, పొందిన ఆనందమును గుర్తుకు తెచ్చుకుని ఆనంద పారవశ్యంలో మునిగి తేలారు. వారంతా మళ్లీ ఫాతిమా నగర్ కాజీపేటలో ని వైష్ణవి గ్రాండ్ హొటల్లో సమావేశమయ్యారు.

అలనాటి తమ ప్రియతమ ఉపాధ్యాయులు శ్రీ దేవులపల్లి చంద్రమౌళి , శ్రీ రవి ఉదయ్ కుమార్ , శ్రీ కామేశ్వరరావు మరియు ఏసు మణిని శాలువాలతో సత్కరించి, స్మారక చిహ్నాలని బహూకరించినారు. ఉపాధ్యాయుల ప్రసంగాల అనంతరము నాటి విద్యార్థులు తమ తమ పరిచయమును గావించుకొని నాటి మధుర స్మృతులు, వారు పొందిన అనుభవాలు, అనుభూతుల్ని, మరియు వారు నేర్చిన విద్యాభ్యాసాన్ని గూర్చి ఒక్కరు ఒక్కరుగా వేదికని ఎక్కి ప్రసంగించినారు. తదనంతరము ఫోటో సెషన్ లో అందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగినారు. తదనంతరం విందు భోజనాలు ఆరగించినారు. ఆ తర్వాత ఆ హొటల్లోని హాల్లో అనేక ఆటలతో, పాటలతో హాస్యపు చలోక్తులతో, ఆనంద డోలికల్లో తేలియాడారు. మంత్రముగ్ధులయ్యారు, పరవశించి పోయారు.

నాటి గురు శిష్యుల అనుబంధము, అలనాటి విద్యావ్యవస్థను ఈనాటి సమాజం మరిచిపోయిన ఈ రోజుల్లో వారంతా రెండున్నర దశాబ్దాల తర్వాత కలిసి ఇలాంటి ఉత్సవం జరపడం ప్రశంసనీయం, అనుసరణీయం మరియు ఆచరణీయము. ఇది నవ్వులు, నాస్టాల్జియా మరియు మన జీవితాలకు పునాది వేసిన పాఠశాల పట్ల కృతజ్ఞతలతో నిండి ఉంది. మా గురువులు, మార్గదర్శకులు, మరియు ఈ రీయూనియన్ విజయవంతం కావడానికి కృషి చేసిన వారందరికీ మన ప్రత్యేక ధన్యవాదాలు.

మా స్నేహం, అభ్యాసం, ఐక్యతకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ం ఇంకా అనేక రీయూనియన్లు ముందుకు జరగాలని ఆకాంక్షిద్దాం.

దీనికి సమన్వయకర్తగా శ్రీ అషితోష్ గైక్వాడ్ వ్యాఖ్యాతగా ప్రొఫెసర్. డాక్టర్ గలానీ వసంత నిర్వాహకులుగా మహ్మద్ షకీరుద్దీన్ శ్రీమతి జయమాల , మనోజ్ పగారే ఇంకా అనేకమంది ఈ బృహత్తర కార్యక్రమాన్ని తమ భుజస్కంధాలపై వేసుకొని విజయవంతం చేశారు. "న భూతో న భవిష్యత్" అన్న చెందాన నిర్వహించారు.

ఈ యొక్క వేడుకలో 10వ తరగతి విద్యార్థులు ఎస్.కె ఇమ్రాన్, ఎండి రావూఫ్, తరుణ్, మురళీ, వినయ్ కుమార్, బొల్లు. శ్రీనివాస్, గౌతమ్, విక్రమ్, మహేష్, ధనరాజ్, రంజిత్, శ్రీలేఖ, స్వప్న, మాధవి, రిజ్వానా బేగం, ఫౌజియా బేగం, కృష్ణంరాజు, రమాదేవి, ఫహీం, కుప్పిరాల సతీష్ బాబు, సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, అక్టోబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీల్లో, బస్తీల్లో జరుగుతున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ , సివరేజ్ పైప్ లైన్ల, సిసి రోడ్ల పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ మంగళవారం పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడుతూ రాఘవేంద్ర నగర్ మరియు సాయిరాం నగర్ కాలనీలో 25 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను, ధర్మపురి, సాయిరాం నగర్ కాలనీ లో 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను, బీరప్ప గడ్డ, ధర్మపురి కాలనీలో 24 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న నూతన సీవరేజ్ పైప్ లైన్ పనులను పర్యవేక్షిస్తూ జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులకు నాణ్యత ప్రమాణాలు కాంట్రాక్టర్ పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరత గతిన పనులు పూర్తి అయ్యే విధంగా అన్నీ చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి. ఈ. వెన్నెల గౌడ్,ఏ.ఈ. రాధిక, వాటర్ వర్క్స్ ఏఈ సత్యనారాయ, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, ఉపేందర్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్,పలే వేణు గౌడ్, మార్క శ్రీను, గణేష్, చిన్న, సత్యనారాయణ, జంగయ్య యాదవ్, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు తదితరులుతదితరులు పాల్గొన్నారు.

## మత ప్రచారం చేస్తున్న పుస్కోస్ ప్రవేట్ పాఠశాల మీద చర్యలు తీసుకోవాలి

**( నమస్తే హైదరాబాద్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో ఏసిపి గారికి ప్రవేట్ పాఠశాల మీద ఫిర్యాదు చేయడం జరిగింది వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని పుస్కోస్ ప్రైవేటు పాఠశాల నిబంధన విరుద్ధంగా పాఠశాలలో మత బోధనలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తుంది. విద్యార్థులకు చర్చి ఫాదర్ తో మత ప్రార్ధన చేయించడం నిబంధనలకు విరుద్ధం ఇలాంటి సంఘటనలకు కారణమైన ఈ యొక్క పాఠశాల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్ల అజయ్ మరియు కార్యకర్తలు అరుణ్, లోకేష్ పాల్గొనడం జరిగింది



# జిల్లా అధ్యక్ష నియామక ప్రక్రియ పై సమావేశంలో ఏఐసిసి అబ్జర్వర్





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ పై సమావేశం నిర్వహించిన ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి

పార్టీ పట్ల అంకిత భావం ప్రజాసేవా దృక్పథం ప్రజాదరణ ఉన్న వ్యక్తినే కార్యకర్తల అభిప్రాయ సేకరణ అనంతరమే జిల్లా అధ్యక్షుడిని నియమించడం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నిమ్బల్కర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దేశవ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల నియామకం ప్రక్రియను ప్రారంభించడం తెలిసింది ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లా అధ్యక్షుల నియామకం కోసం కసరత్తు మొదలైంది. మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం ఆమె మంగళవారం మూసాపేట కైతలాపూర్ రోడ్ లోని లియో ఫంక్షన్ హాల్ లో కూకట్ పల్లి నియోజకవర్గ%శీ% కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇంచార్జ్ బండి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ అధికారం, పదవుల కోసం కాక పార్టీ పట్ల నిబద్ధత సీనియారిటీ,సిన్సియారిటీ ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులను మాత్రమే పార్టీ తగిన రీతిలో గౌరవిస్తుందని గుర్తిస్తుందన్నారు. ఇతర పార్టీల మాదిరి అధిష్టానం ఆదేశాల మేరకు నాయకులను నియామకం కాకుండా కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుని నియామకం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన మేరకు దేశవ్యాప్తంగా ఇదే తరహాలో జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామం, బూత్ స్థాయి వరకు పార్టీ పదవులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది అన్నారు. సమావేశం అనంతరం ఆమె కార్యకర్తలతో వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయ సేకరణ చేశారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాధరణ ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరు ఏమి చేయలేరు అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ 8 లక్షల చెక్కును బాధితుడి ఇంటికి వెళ్లి తను స్వయంగా ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో యువతకు ఉద్యోగాల కల్పనలో విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో తెలంగాణ ప్రభుత్వం భారతదేశానికే దిక్సూచిగా ఉందన్నారు. ఏ నాయకుడూ పైనుంచి ఊడిపడడని ప్రజల నుంచే పుట్టుకొస్తాడన్నారు. నాయకులుగా ఎదగాలంటే ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజల్లోనే ఉండాలని సూచించారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు స్థానిక నాయకులు ప్రభుత్వ స్థలాలను చెరువులను కబ్జాలు చేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారని రమేష్ ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్లనాగిరెడ్డి, తూము వేణు, టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్ , జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,కర్క పెంటయ్య, సంజీవరావు, గంధం రాజు ,డివిజన్ అధ్యక్షులు, మరియు డివిజన్ మహిళా అధ్యక్షురాలు ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బిసి,ఎస్సీ, ఎస్టీ విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెల 18న రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

- రాష్ట్ర బంద్ తో రిజర్వేషన్ వ్యతిరేకుల కళ్ళు తెరిపిస్తా%శీ
- బంద్ కు అఖిలపక్ష పార్టీలు మద్దతు ప్రకటించాలిలి
- బంద్ లో పార్టీలకతీతంగా బీసీ శ్రేణులు పాల్గొని బీసీల సత్తా చాటాలి





**ఉప్పల్ , అక్టోబర్ 14 ( నమస్తే హైదరాబాద్ ):** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని బీసీ జేఏసీ చిల్కా నగర్ కమిటీ పిలుపునిచ్చారు.

మంగళవారం ఉప్పల్ లో చిల్కా నగర్ నోవా బెంక్వట్ హాల్ లో ఈ బందుకు రాష్ట్రంలోని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బీసీల రాష్ట్ర బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు.బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసం వారు ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని, ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంద్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం 36 మంది సభ్యులతో చిల్కానగర్ బీసీ జేఏసీ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జేఏసీ కమిటీలో పుప్పాల వెంకటేశ్వర్లు, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బోడ విద్యాసాగర్, తెలంగాణ సంపత్, అంబటి జగదీష్,దేవసాని బాలచందర్, నేర్థం భాస్కర్ గౌడ్, గోనే అంజయ్య, కొండోజ అశోక్ చారి, జల్లి మోహన్, రామరాజు యాదవ్, సంఘ స్వామియాదవ్, ఓర్సుశేఖర్, గోనే శ్రీకాంత్, తన్నీరు కొండలరావు, రాగిరి జ్ఞానేశ్వర్, పిట్టల నరేష్, సకినాల ప్రసాద్ నేత, కొయ్యడ ప్రసాద్ నేత, శనిగరం తిరుమలేష్, పలుగుల యాదగిరి, కావలి నరసింహ, బజారు జగన్ గౌడ్, గుర్రాల మల్లేష్, పెండెం నాగరాజు,పల్లె రాజ్ కుమార్ గౌడ్, శివ కోటి, కొంపల్లి రవి, నరసింహ చారి, కొంపల్లి బాలరాజు, సీతారామ చారి, ఆలే నరేందర్, బూర్గుల రమేష్ గౌడ్, పైడిపాల సాయిలు, షామీర్ పేట్ చంద్రయ్య, కొర్ర కృష్ణ నాయక్, డాక్టర్ అశోక్, పుల్లం గారి రవీందర్ ను కమిటీ సభ్యులు గా తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పండ్ల కిషన్ గౌడ్, వెంకన్న,బజార్ హేమంత్ గౌడ్,రామగిరి సురేష్,మట్ట రమేష్ గౌడ్, ఏక్కల్ దేవి నర్సింలు,నాగు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భారత్ నగర్ లో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

## -రూ.20 లక్షలతో ఉప్పల్ భారత్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం





**ఉప్పల్, అక్టోబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే మంగళవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ ఓల్డ్ భారత్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 20 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారి సత్యనారాయణ బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు.తొందరలోనే ఓల్డ్ భారత్ నగర్ లో స్ట్రోమ్ వాటర్ డ్రైన్, సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ సత్యనారాయణ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,ముత్యంగారి రామ్,లక్ష్మణ్,ప్రశాంత్ రెడ్డి,గౌరిగ చిరంజీవి,కరే రాజు,హరి బాబు,చిన్న,నవీన్ గౌరిగ కళమ్మ,ఆలే మల్లేష్,ఆలే వెంకటేశ్,బట్కిరి శివ,కణమైన నరేష్,రంగుల శేఖర్ ముదిరాజ్,వంశీగౌడ్,శివ పాల్గొన్నారు.

# గోపనపల్లి దూడెల మల్లికార్జున స్వామి దేవాలయంలో జిల్లా ఒగ్గు పూజ కళాకారుల సంఘం ఎన్నిక

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న యాదవ సంక్షేమ సంఘం జిల్లా రాష్ట్ర నాయకులు ఒగ్గు కళాకారులు



**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు ఉదయం. ఉమ్మడి వరంగల్ జిల్లా గోపణపల్లి గ్రామంలోని దూడెల మల్లికార్జున స్వామి ఆలయం లో వరంగల్ ఒగ్గుపూజా కళాకారుల జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి .ముఖ్య అతిథులుగా యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బాసనబోయిన వినోద్ కుమార్ యాదవ్, మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా యాదవకుల పోరాట సమితి యూత్ ప్రెసిడెంట్ తీగల రాకేష్ యాదవ్, పాల్గొన్నారు యాదవ ఒగ్గు పూజారుల నియామక కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర యాదవ ఒగ్గు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాలువ మనోజ్ యాదవ్ మాట్లాడుతూ.చరిత్ర రానున్న తరాలకు అందించాలంటే యాదవ ఒగ్గు పూజారుల ఐక్యత ఎంతైనా అవసరం ఉంది అని అన్నారు. యాదవ ఒగ్గు పూజరుల జాతీయ నంది అవార్డు గ్రహీత. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మక్కాపెల్లి రాజమల్లు యాదవ్ వరంగల్ .జిల్లా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది..వరంగల్ జిల్లా అధ్యక్షునిగా కాసాని సంపత్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బోయినీ ఐలయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా బోయినీ కృష్ణం రాజ్ యాదవ్, కోశాధికారిగా బోయినీ అనిల్ యాదవ్, కార్యదర్శిగా బోయినీ యాకయ్య యాదవ్, ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో జాతీయ యువజన అవార్డు గ్రహీత కొండ రవి యాదవ్, మరియు వరంగల్ జిల్లా యాదవ నాయకులు మాదాము వినోద్ యాదవ్, రాకేష్ యాదవ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, జిల్లెల వెంకన్న యాదవ్, ప్రదాన కార్యదర్శి కాల్వ శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల రవి యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రెగుల సాయి కృష్ణ యాదవ్, ఉమ్మడి .జిల్లాలోని ప్రస్తుత. వరంగల్ జిల్లా.హనుమకొండ జిల్లా యాదవ ఒగ్గు పూజారులు సంఘం నాయకులు కొమురయ్య యాదవ్, ఐలోని యాదవ్, సాయిలు యాదవ్, దేవేందర్ యాదవ్, మల్లేశ్ యాదవ్, నాగరాజు యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం ప్రతిష్టాత్మకము



**నమస్తే హైదరాబాద్ :** ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రగతిని సమీక్షించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు రాకపోతే కొన్నిచోట్ల పాఠశాలలు మూత వేశారని సమాచారం ఉంది. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు ఎప్పటికప్పుడు రాకపోతే కొన్ని పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఉందని అధికారులు నివేదిస్తున్నారు, కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుందని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. డీఈవో లు వెంటనే అన్ని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను సందర్శించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటిస్తున్నారా? లేదా? ఆయా పాఠశాలల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వెంటనే నివేదిక సమర్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. గడిచిన ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రస్తుతం ఆ విద్యార్థులంతా ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, ఉన్నత విద్యకు వెళ్లారా ?లేదా? తదితర వివరాలు సేకరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు. సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాశ్, సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామికి అభిషేకాలు, ఆకు పూజలు





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని శ్రీ కాల్వ ఒడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఈ రోజు మంగళవారం,అక్టోబర్ నెల 14 వ తేదీ, ఆశ్వీయుజ మాసం అష్టమి తిథి, పునర్వసు నక్షత్రం, మంగళవారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు.అన్నదానం చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కొల్లు విశ్వనాథం అక్కుబాయమ్మ, కొడుకు లండన్ లో నివాసం ఉంటున్న కొల్లు.కోటేశ్వరరావు రమాదేవి, (లండన్ వాస్తవ్యులు. ) కూతురు యోగిత పుట్టినరోజు సందర్భంగా, అన్నదానం. అభిషేకాలు ఆకు పూజ లు చేసారు.ఇట్టి కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు,. మరియు అన్నదాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ మంకెన నాగేశ్వరరావు చిట్టెమ్మ, కూతురు అల్లుడు తాటికొండ అశోక్ అఖిల, దంపతులు , పమ్మి గ్రామం, వారి పిల్లలు సుజన్, దర్శన్, మరియు కోదాడ వాస్తవ్యులు శ్రీ చిత్రపు . శ్రీనివాస్, రాజ్యలక్ష్మి దంపతులు, వారి పిల్లలు,మనస్విని , శాలిని, శ్రీ బాలాజీ సలహా కేంద్రం, రిజిస్ట్రేషన్ ఆఫీస్,, దంపతులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు.పొందూరు వెంగళరావు,కవిత దంపతులు 1కింట బియ్యం అందజేసారు, ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు... మధ్యాహ్నం 1 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు... భక్తులు దాదాపు 600 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాతలు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు, లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోకి అసాంఘిక వ్యక్తులు ప్రవేశించకుండా పటిష్టంగా తనిఖీలు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం

**23 ప్రాంతాలలో ఏకకాలంలో పోలీసు నాఖాబంది నిర్వహించినారు.**

**సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.**




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, పాత నేరస్తుల కదలికలు, అంతర్రాష్ట్ర అంతర్ జిల్లా ముఠాల కదలికలు, అనుమానితుల కదలికలు నిర్మూలించడంలో భాగంగా మరియు జిల్లా ప్రజలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించడం ఉద్దేశంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా అష్టదిగ్బంధనం చేసి ఏకకాలంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో 23 ప్రాంతాలలో పోలీసు నాఖాభంది నిర్వహిస్తున్నామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు.
సూర్యాపేట జిల్లా కేంద్రం ఖమ్మం రోడ్డు అమ్మ గార్డెన్ వద్ద నిర్వహించిన నాకబంది తనిఖీలను జిల్లా ఎస్పీ గారు పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినాము. దీనిలో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులని క్షుణ్ణంగా పరిశీలన చేయడం జరుగుతుంది. జిల్లాలోకి ఎవరైనా అసాంఘిక వ్యక్తులు ప్రవేశించకుండా పటిష్టంగా తనిఖీలు చేశామన్నారు, అలాగే అక్రమ రవాణా పశువుల అక్రమ రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, ఇసుక అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేశాము, జిల్లాలోకి దొంగలు, దోపిడీ వ్యక్తులు ప్రవేశించకుండా ప్రతిష్టనిగా ఉంచాము అన్నారు. ఏకకాలంలో నిర్వహించిన ఈ తనిఖీలు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. అలాగే అనుమానితులు ఉంటే ఫింగర్ ప్రింట్స్ డివైస్ స్కానర్లతో వారి యొక్క వేలిముద్రలను తనిఖీ చేసి వారిపై ఎలాంటి నేరాలు ఉన్నాయని తనకి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

## ఏకకాలంలో ముమ్మురంగా పోలీసుల తనిఖీ

**నమస్తే హైదరాబాద్ :** కె. నరసింహ ఐపీస్ సూర్యాపేట జిల్లా ఎస్పీ యొక్క ఆదేశానుసారం ఈరోజు అనగా తేదీ 14-10-2025 సాయంత్ర%శీ% కోదాడ మండల పరిధిలోని రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద కోదాడ రూరల్ సిఐ. ప్రతాప్ లింగం ఆధ్వర్యములో కోదాడ రూరల్ ఎస్సై గోపాలరెడ్డి మరియు సిబ్బంది నాఖా బంది నిర్వహించి వాహనాలు తనిఖీలు నిర్వహించారు.

## హామీ ఇచ్చిన 24గంటల లోపే లక్ష్మీ నరసింహ కాలనీలో డ్రైనేజీ పనులు- కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డిని అభినందించిన కాలనీవాసులు





**ఉప్పల్, అక్టోబర్ 14 (నమస్తే హైదరాబాద్):** ప్రజా ప్రతినిధులు ఉండేదే ప్రజల సమస్యలను పరిష్కరించడం.. కష్టాలు వచ్చినప్పుడు ఆదుకోవడం.. ఈ రెండు పనులు చేస్తున్నారు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ప్రజలు కలిసినప్పుడు, వారి సమస్యలు చెప్పినప్పుడు.. హామీలు ఇవ్వడం, ఆ తర్వాత కనిపించకుండా పోవడం మరికొందరు తత్వం,
కానీ రజిత పరమేశ్వర్ రెడ్డి ఇందుకు భిన్నంగా ఇచ్చిన మాట కోసం.. 24 గంటలు తిరగకముందే అభివృద్ధి పనులు చేపిస్తూ.. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.విషయానికొస్తే.. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి నిన్న సోమవారం అభివృద్ధి పనుల పర్యవేక్షణకు ఉప్పల్ హిల్స్ కు వెళ్లారు.
అదే సమయంలో పక్క కాలనీ లక్ష్మీ నరసింహ కాలనీవాసులు డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. అంతే మీ సమస్యను వెంటనే పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకునేందుకు మంగళవారమే ఉదయాన్నే డ్రైనేజీ పనులు కూడా ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. స్వయంగా కార్పొరేటర్ పనులను సైతం ప్రారంభించడం గమనార్హం.కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ,ఏఈ రాజ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, దుర్గం నవీన్ యాదవ్,ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ,సల్లా ప్రభాకర్ రెడ్డి,ఆకు రవి,నాగరాజు ,రవి ,గోరిగే సత్తయ్య ,శేఖర్ గౌడ్ ,మల్లారెడ్డి ,బాలు యాదవ్ ,మహేష్ ,అంజయ్య, శంకర్ ,పర్వతాలు ,గోవింద్ కుమార్ ,లడ్డు కుమార్ ,మహేష్ గౌడ్ ,రాజు ,బాలయ్య,రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాచారంలో కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, అక్టోబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్లోని ఈఎస్ఐ హాస్పిటల్ లోపల నుండి చాలాకాలంగా ఉన్న ఓపన్ నాలా పూడిక ఏర్పడి పూర్తిగా డ్రైనేజీలు రోడ్లపైకి ప్రవహించడంతో ఈ సమస్య పరిష్కారానికి 90 లక్షల రూపాయల వ్యయంతో భారీ వర్షపు నీటి డ్రైనేజీ నిర్మాణానికి, అన్నపూర్ణ కాలనీలో సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ లను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ఎం రమేష్ బాబు, నాచారం డివిజన్ బారాస పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రామ్ రెడ్డి నగర్ కాలనీ సభ్యులు, అన్నపూర్ణ కాలనీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు...










**నమస్తే హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామానికి చెందిన చింతపల్లి వెంకటయ్య గౌడ్. తన కూతురు జనని. జనని లేనందున తన కూతురు పేరుతో జనని ఫౌండేషన్ ఏర్పాటు చేసి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బుక్స్ .ప్లేట్స్. వాటర్ ప్లాంట్. చిన్నారులకు బాత్రూమ్స్. వీటితోపాటు. క్రీడల్లో రాణించాలి క్రీడల్లో ముందుండాలి మంచి మంచి ఉద్యోగాలు సాధించాలి తాలూకా స్థాయి నుండి జాతీయస్థాయి గేమ్స్ ఆడి గ్రామానికి మంచి పేరు తేవాలి అంటూ విద్యార్థులకు ఆర్థిక సాయంతో పాటు సంబంధిత ఆటలకు సంబంధించి

**సరిలేరు నీకెవ్వరు... ఆ గ్రామం అందరికీ ఆదర్శం**

**ఆ గ్రామంలో చిన్న పిల్లాడిని అడిగిన చెప్తారు ఆయనే చింతపల్లి వెంకటయ్య గౌడ్. జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఒకటా రెండా ఒక వైపు రైతు మరొకవైపు గ్రామ అభివృద్ధినికి సహకారం వెంకటయ్య గౌడ్**

స్పోర్ట్స్ మెటీరియల్ కు సంబంధించిన ఆర్థిక సాయం తనవంతుగా చేస్తున్నాము అన్నారు. అలాగే గ్రామంలో ప్రమాదాలు జరుగుతున్నాయి మరణాలు పెరుగుతున్నాయి కుటుంబంలో దుఃఖ శ్లోకం మిగులుతుంది. ప్రమాదాలు నివారించడానికి కలకుండా గ్రామంలో ప్రధాన రోడ్లకు ఇరువైపులా భారీ గేట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మూగజీవాలకు వృద్ధులకు వికలాంగులకు చిన్నారులకు వాహనాలు నడిపే టప్పుడు రోడ్డు దాటేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కలకొండ గ్రామంలో భారీ గేట్స్ ఏర్పాటు చేశారు అది తన కూతురు జనని తో ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ఆధ్వర్యంలో. వీటికి తోడు ఇటు ఆమనగల్ అటు మాడుగుల ప్రధాన రోడ్లకు ఇరువైపులా ప్రమాదాలు జరగకుండా పొదలుగా అడ్డంగా ఉన్న ముండ్ల పొదలను తొలగించడంతోపాటు రోడ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఇలా ఉండగానే ఆ గ్రామంలో ఎవరు చనిపోయిన ఆ కుటుంబానికి ఆసరాగా ఉంటూ జననీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు చనిపోయిన కుటుంబానికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ అందిస్తున్నారు. వీటికి తోడు సైబర్ క్రై దొంగతనాలకు ప్రమాదాల నివారణకు గ్రామంలో అతి క్వాలిటీతో కూడిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామాల్లో అందరూ కామదేవతగా కొలుచుకునే కొన్ని దేవాలయాలు సైతం పునర్నిర్మాణం కోసం తమవంతుగా అందిస్తూ గుడి పునర్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేసి గుడిని నిర్మించారు. ఇప్పటివరకు దాదాపు రెండు కోట్ల వరకు అమౌంట్ ఖర్చు చేసి రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం కలకొండ గ్రామ అభివృద్ధికి జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తూ గ్రామ అభివృద్ధికి చింతపల్లి వెంకటయ్య గౌడ్ ఒక ప్రత్యేకంగా నిలిచారు. ఇకముందు కూడా గ్రామంలో ఏ అవసరత ఉన్న ఎవరికైనా ఏ పని కావాలన్నా నా వంతుగా నేను ముందు ఉండి సాయం సపోర్ట్ అందిస్తాను అని ఈ సందర్భంగా తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయికి ఎంబిబిఎస్ సీట్ డాక్టర్ సీట్ వచ్చినందున ఆ అమ్మాయిని శాలువాతో సన్మానించి తనవంతుగా 5 వేల రూపాయలు అమ్మాయికి ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగంగానే క్రీడల్లో పాల్గొన్న చిన్నారులను అభినందించడానికి మాడుగుల మండలానికి చెందిన సీఐ వేణుగోపాల్. ఎస్సై రాఘవేందర్ గౌడ్. జనని ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతపల్లి వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. గ్రామ పెద్దలు. గ్రామ యువకులు. విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీఎస్టీ 2.0తో నిర్మాణ రంగానికి ఊతం



**నమస్తే హైదరాబాద్ :** రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 14 కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఎస్టీ 2.0తో నిర్మాణ రంగానికి ఊతం లభించిందని కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ అన్నారు. సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ సామాన్యుల సొంతింటి కల సాకారానికి జీఎస్టీ సంస్కరణలు దోహదపడతాయని అన్నారు. సిమెంట్‌పై గతం లో 28 శాతంగా ఉన్న జీఎస్టీని 18 శాతానికి, ఇసుక, టైల్స్‌పై ఉన్న 12శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించారన్నారు. వీటితో పాటు గ్రానైట్, మార్బుల్, రంగులు వంటి వాటిపై జీఎస్టీ తగ్గిందన్నారు. సాదరణం ఇంటి నిర్మాణంలో సామాగ్రిలో అయ్యే ఖర్చులో 10-15శాతం ఆదా అవు తుందన్నారు. అనంతరం భవన నిర్మాణదారుల అభిప్రాయాలను సేకరించారు.కార్యక్రమంలో కా ర్పొరేషన్ సెక్రటరీ శైలజావల్లి, డీసీ ఎస్.వెంకటరమణ, ఇన్‌చార్జి ఎస్ఈ రీటా, డిప్యూటీ సీపీలు నాయుడు, శ్రీనివాస్, ఈఈ మదార్సాఆలీ, పలువురు భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

స్థానిక సీతంపేటలో మంగళవారం రాత్రి జరిగిన సూపర్ జీ ఎస్టీ-సూపర్ సేవింగ్స్ ప్రచార కా ర్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వా సు ఇంటింటికీ, చిరు దుకాణాలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు,మం త్రి నారా లోకేశ్ అహర్నిశలు శ్రమించి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కంపెనీలను రాష్ట్రానికి తీసుకొస్తున్నారన్నారు. 12 నెలలు శ్రమించి నేషనల్ పాలసీల్లో కూడా మార్పులు చేయించి 2లక్షల మందికి ఉపా?ధి కల్పించి రూ1.33 పెట్టుబడులను పెట్టే గూగుల్ క్లౌడ్ సంస్థను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి లోకేశ్ కృషి అభినందనీయమన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణను మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తు న్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. దేశం మొత్తం గర్వి చదగ్గ కార్యక్రమం జరుగుతుంటే వైసీపీ వాళ్లు గూగుల్ క్లౌడ్ సంస్థకు భూ ములివ్వకుండా అడ్డు పడి ఈ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్ర చేయడం దుర్మార్గమని ఎమ్మెల్యే వాసు మండిపడ్డారు.

# జీఎస్టీ 2.0పై అవగాహన, ఆయా వస్తువులను తగ్గింపు ధరలను అందించేందుకు ఏర్పాటు



**నమస్తే హైదరాబాద్ :** జీఎస్టీపై ప్రజలకు అవగాహన కల్పించి, ధరలు ఎంత మేరకు తగ్గాయో వివరించడానికి, ఆయా వస్తువులను తగ్గింపు రేట్లపై అందించడానికి షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు ఈ ఫెస్టివల్ ఉంటుందన్నారు. వ్యాపార సంస్థలు, డ్వాక్రా సంఘాలతో కలిసి సుమారు 60 స్టాళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు లావాదేవీలు ఉంటాయని, అవగాహనకు శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఇతర అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అదనపు కమిషనర్ ఎస్.శేఖర్, అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, డీటీఓ మాధవి, హెూటల్స్ అండ్ టూరిజం అసోసియేషన్ ప్రతినిధి పవన్ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.21,786 మందికి షుగర్

క్యాన్సర్ బాధితులు 225 మంది...

జిల్లాలో ముగిసిన ఎన్‌సీడీ

(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) 3.0 సర్వే

4.0 ప్రారంభం

క్యాన్సర్‌ను ప్రాథమిక స్థాయిలో గుర్తించడమే లక్ష్యం

విశాఖపట్నం, అక్టోబరు 14

జిల్లాలో అసంక్రమిత వ్యాధుల (అంటువ్యాధులు కానివి)తో బాధపడుతున్న వారిని గుర్తించేందుకు నిర్వహించిన ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) 3.0 సర్వే ముగిసింది. గడిచిన ఏడాది నవంబరు నుంచి ఈ ఏడాది సెప్టెంబరు నెలాఖరు వరకు నిర్వహించిన ఈ సర్వేలో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగులను గుర్తించారు. ఎన్‌సీడీ 3.0లో భాగంగా జిల్లాలో 18,32,792 మందిని పరీక్షించాల్సి ఉంది. అయితే 15,25,932 (83.26 శాతం) మందిని పరీక్షించారు. మరో 16.74 మందిని స్క్రీనింగ్ చేయాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ నెల నుంచి ఎన్‌సీడీ 4.0 సర్వేను జిల్లాలో అధికారులు ప్రారంభించారు. ఎన్‌సీడీ 3.0 సర్వే ప్రకారం జిల్లాలో 15 లక్షల మందికిపైగా ప్రజలను పరీక్షించగా, 62,180 మందికి హైపర్ టెన్షన్ (బీపీ) ఉన్నట్టు ప్రాథమిక పరీక్షల్లో గుర్తించారు. తదుపరి నిర్వహించిన పరీక్షల్లో 33,812 మంది బీపీతో బాధపడుతున్నట్టు తేలింది. అలాగే 21,786 మంది షుగర్‌తో బాధపడుతున్నట్టు తేలింది. ఇంకా 3,201 మందికి నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్టు గుర్తించి పరీక్షలు నిర్వహించగా 73 మందికి వ్యాధి ఉన్నట్టు తేలింది. అలాగే, రొమ్ము క్యాన్సర్ అనుమానిత కేసులు 1,969 గుర్తించగా, వారికి పరీక్షలు నిర్వహించగా 112 మందికి నిర్ధారణ అయ్యింది. అలాగే, సర్వైకల్ క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్న 1,948 మందికి ఆరోగ్య శాఖ సిబ్బంది పరీక్షలు నిర్వహించగా 40 మందికి నిర్ధారణ అయింది. వారికి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కేజీహెచ్‌కు రిఫర్ చేశారు. 4.0 సర్వే ప్రారంభం..జిల్లాలో ఎన్‌సీడీ 4.0 సర్వే ప్రారంభమైంది. ఈ సర్వే ప్రధానంగా క్యాన్సర్ కేసులను గుర్తించడమే లక్ష్యంగా సాగనుంది.

# కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ నాయకుల భాగవతాలు ఒక్కొక్కటి వెలుగులోని తీసుకొస్తా మాజీ సర్పంచ్.

## బిఆర్ఎస్ అవినీతి సినిమా అయిపోలేదు ఇప్పుడే స్టార్ట్ అయింది అంతకుమించి సినిమా చూపిస్తా అంటున్నా బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల భూ కబ్జాలభాగవతం బట్టబయలు చేస్తాకాంగ్రెస్ పార్టీ బృంగి ఆనంద్ కుమార్..



**నమస్తే హైదరాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని మాజీ సర్పంచ్ బృందంకుమార్ ఇంట్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పది సంవత్సరాలకాలంలో సర్వే నెంబర్.57/ఏ./2 లో 47.48.49.50.51 ప్లాట్ లలో 772 గజాల ప్లాట్లు అవినీతికి పాల్పడింది బిఆర్ఎస్ పార్టీ. మాజీ వైస్ చైర్మన్ షాహైద్.మాజీమున్సిపల్ చైర్మన్ సత్యం.భూ కబ్జా భాగవతాలు ఒక్కొక్కటిగా డాక్యుమెంట్లతో పూర్తి ఆధారాలతో వెలుగులోనికి తెస్తాననీ టీవీ సీరియల్ ప్రతిరోజు ఒక సంఘటన ఎపిసోడ్ వైస్ కల్వకుర్తి ప్రజల ముందుకు అధికారుల ముందుకు నాయకుల ముందుకు తీసుకొస్తానని కల్వకుర్తి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ అన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎద్మ సత్యం . వైస్ చైర్మన్ షాహిద్. మరో వ్యక్తి మాజీ చైర్మన్ శ్రీశైలం.వీరికి తోడు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కల్వకుర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో పనిచేసిన కమిషనర్ ఆశిష్ కుమార్. వీరికి తోడు ఔట్సోర్సింగ్ ఒక ఎంప్లాయ్. కల్వకుర్తి గతంలో పనిచేసిన ఒక సబ్ రిజిస్టర్.అందరూ కుమ్మక్కై ప్లాట్లు అమ్ముకొని కోటి 50 లక్షలు అవినీతి చేశారని కల్వకుర్తి పట్టణంలోని కొన్ని సర్వే నెంబర్లను కొన్ని జిపి లేఔట్లను స్వాహా చేశారని ఘాటుగా విమర్శించారు. కొందరు ఏకంగా తమ సొంత కుటుంబ సభ్యుల ఆస్తిపై కన్నేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వైనం.కమిషన్లకు కక్కుర్తి పడి కమిషన్లు కూడాతీసుకున్నారు. బృంగి ఆనంద్ కుమార్ అనే వ్యక్తి నీతి నిజాయితీ తో ఉంటానని కల్వకుర్తి ప్రజా నికానికి తెలుసునని. కల్వకుర్తి మున్సిపాలిటీ ఏరియాలో గత కొన్ని సంవత్సరాలుగా వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసుకొని కమర్షియల్ గాఉపయోగించుకుంటున్నారు. దీని టాక్స్ కట్టడంలో మాజీ చైర్మన్ ఎడ్మా సత్యం చెప్పే మాటలకు చేసే పనులకు అంతనా పొంతన లేదు ఎవరైనా టాక్స్ కోసం పోతే కూడా వారినిభయభ్రాంతులకు గురి చేయడం జరిగిందని తేటతెల్లగా మీడియా సమావేశంలో కూడా ప్రజల దృష్టికి తీసుకు వచ్చినారు. మరి సామాన్యులకు ఒక న్యాయం మరి ఒక మాజీ చైర్మన్ కు ఒక న్యాయమా ఇది తెలిసిన ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు మందిది మంగళవారం మనది సోమవారం అంటున్న మాజీ చైర్మన్. దీనికి తోడు కల్వకుర్తిలో ఇక్కడ చూసిన అక్రమ బెంచర్లు దానికి తోడు జిపి లేఅవుట్ ను ఎలాంటి అనుమతులు లేకుండా సెల్లింగ్ రీసెలింగ్ చేయడం గమనార్గం. అన్ని డాక్యుమెంట్స్ పేపర్లతో సహా వివరాలతో సహా బయటపెట్టిన కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు బృంగిఆనంద్ కుమార్. సభాముఖంగా మీడియా ముఖంగా కల్వకుర్తిలో ఎలాంటి అక్రమాలు జరిగాయి ఇలాంటి అవినీతి జరిగింది అనే విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోనికి తేవడంతో పాటు ఈ రోజు మీడియా సమావేశానికి వివరణలో భాగంగా ఆనంద్ కుమార్ మీడియా సమావేశానికి కొన్ని డాక్యుమెంట్స్ చూయించారు సర్వే నెంబర్ల విషయాలు తెలిపారు ఆ సర్వే నెంబర్లు... 57/%ఖ%2 లో 772 గజాల ప్లాట్ అవినీతికి బీఆర్ఎస్ నాయకులు పాల్పడ్డారు. సర్వేనెంబర్ 2017లో 51 ఫ్లాట్ లేఅవుట్ చేశారు అప్పటి సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 47 48 49 50 51 ప్లాట్ లలో మొత్తం 772 గజాల గ్రామపంచాయతీకి ఇచ్చారు 2020 కంటే ముందే మిగతా 46 ఫ్లాట్లు వెంచర్ నిర్వాహకులు అమ్మివేశారు గ్రామపంచాయతీ ఇచ్చిన ప్లాట్లు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తో కలిసి మాజీ చైర్మన్ కట్టుకున్నారని అది మర్చిపోయారు మీడియా ముందు మాట్లాడితే ఏం మాట్లాడుతున్నారో ఆలోచించి మాట్లాడాలని ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. ఈ అవినీతిలో భాగంగా సబ్ రిజిస్టర్ అవినీతి కూడా ఉంది సర్వేనెంబర్ 46 సర్వే నెంబర్ లో గల 28 ఫ్లాట్స్ 150 గజాల అప్పటి సర్పంచ్ వికలాంగుల కొరకు కేటాయించారు ఈ ఫ్లాట్ లను 2023లో కోఆప్షన్ నెంబర్ ఖలీల్ తొమ్మిది లక్షలకు గిరిధర్ అనే వ్యక్తికి అమ్మారు ఆ ఫ్లాట్లు వికలాంగులకు కేటాయించిన సంగతి తెలియక కొనుగోలు చేసిన గిరిధర్ తన డబ్బులు తిరిగి ఇవ్వాలని నేటికీ ఆ చైర్మన్ ల చుట్టూ చెక్కర్లు కొడుతున్నాడు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డు వేయడానికి కూడా ఎవరు సాహసం చేయలేదు దీనికి తోడు కల్వకుర్తి పట్టణంలో 2018లో వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ నిర్మించారు అన్ని కార్యక్రమాలు అందులోనే జరుగుతున్నాయి కానీ ఇప్పటివరకు ఒక్క రూపాయి టాక్స్ కట్టలేదు కట్టమని అధికారులు వెళ్తే కూడా వాళ్లను భయభ్రాంతులకు గురి చేశారు కనీసం బిల్డింగ్ కొలతలు తీసుకోవడానికి కూడా వెళ్లిన మున్సిపల్ సిబ్బందిపై తిట్టడమే కాదు దౌర్జన్యానికి పాలు పడ్డాడు అని ఆరోపణలు కూడా ఉన్నాయి ఆర్ అండ్ బి రోడ్డు కబ్జా చేసి ఆ బిల్డింగ్ నిర్మించారు అనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏది ఏమైనా అధికారంలో ఉండి ఇలా దుర్వినియోగం చేయడం సమంజసం కాదు అని ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. ఏది ఏమైనా టిఆర్ఎస్ నాయకుల చిట్కాలు ఒక్కొక్కటిగా వెల్లులిలోనికి తెస్తాను అని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్ గోరేటి శీను అజాజ్ బాలు నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాన్ నాయక్ చిన్నారెడ్డి పాండురంగారెడ్డి విశ్వవేగం భాస్కర్ వెంకట్ శ్రీనివాసులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చెరువులు, కుంటలు, కెనాల్ పూడిక తీయుటకు కావలసిన నిధులు కేటాయించేందుకు చర్యలు ఎమ్మెల్యే నాగరాజు...

## నీటిపారుదల శాఖ పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, సీతక్క, ఎమ్మెల్యేలు గండ్ర, యశస్విని, నాగరాజు...





**నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క), ఎంపీ బలరాం నాయక్, సహచర ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణ రావు, హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-..."వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని చెరువులు, కుంటలు, కాల్వలు, మరియు సాగు నీటి వనరుల పునరుద్ధరణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించేలా పూడికతీత పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి చెరువు శిఖం భూములను రక్షించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు తక్షణమే చేపట్టాలి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధుల కేటాయింపు చేయడం ద్వారా వ్యవసాయ రంగం బలోపేతం అవుతుంది," అని పేర్కొన్నారు.అదేవిధంగా డీ-8, డీ-9 కాల్వల పునరుద్ధరణ, మరియు వడ్లకొండ చెరువు కట్ట బలోపేతం చెరువు మీద కేబుల్ బ్రిడ్జ్ నిర్మాణం వంటి నిధులు మంజూరు చేయించి త్వరితగతిన పూర్తి చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఎవరికైనా చెరువులు, కుంటలు లేదా కెనాళ్లపై కబ్జా చేసి అడ్డంకులు సృష్టించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కూడా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. అధికారులు ఇలాంటి అక్రమాలపై నిశితంగా పర్యవేక్షణ చేస్తే అవగాహన కలిగి ఉండాలని అన్నారు.... రైతుల శ్రమను గౌరవించాలంటే నీటి పారుదల వ్యవస్థలు సక్రమంగా ఉండాలి. అధికారులు క్రమం తప్పకుండా స్థల పరిశీలనలు చేసి, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి, అని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు... ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఇన్ - చీఫ్ రాహుల్ బొజ్జ, నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, అధికారులు ఎస్సీలు, సీఈలు, డిఇలు తదితరులు పాల్గొన్నారు....

# అభయాంజనేయ స్వామి దేవాలయం లో విశేష పూజలు, అన్నదానం.

**నమస్తే హైదరాబాద్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో మంగళవారం,అక్టోబర్ నెల 14 వ తేదీ, ఆశ్వీయుజ మాసం అష్టమి తిథి, పునర్వసు నక్షత్రం, మంగళవారం సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, మరియు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకుని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించారు.


అన్నదానం చేయించిన దాతలు చిలుకూరు వాస్తవ్యులు శ్రీ కొల్లు విశ్వనాథం అక్కుబాయమ్మ, లండన్ వాస్తవ్యులు కొల్లు కోటేశ్వరరావు రమాదేవి, లండన్ వకూతురు యోగిత పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శ్రీ మంకెన నాగేశ్వరరావు చిట్టెమ్మ, కూతురు అల్లుడు తాటికొండ అశోక్ అఖిల, పమ్మి గ్రామం, సుజన్, దర్శన్, దంపతులు, కోదాడ వాస్తవ్యులు శ్రీ చిత్రపు శ్రీనివాస్, రాజ్యలక్ష్మి దంపతులు, మనస్విని , శాలిని, శ్రీ బాలాజీ సలహా కేంద్రం, రిజిస్ట్రేషన్ ఆఫీస్,, దంపతులు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అన్నదాతలు ప్రత్యేకంగా స్వామి వారి కి ప్రత్యేక అభిషేకాలు ఆకు పూజ లు చేసారు. ప్రత్యేకంగా స్వామివారి అన్నదాన ప్రసాదం కార్యక్రమమునకు పొందూరు

వెంగళరావు,కవిత దంపతులు 1కింట బియ్యం అందజేసారు. ఆ తర్వాత ఆలయం అర్చకులు భక్తుల కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం 1 గంటకు భక్తులు కు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు దాదాపు 600 వందల పై చిలుకు అన్ని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయం సంప్రదాయం ప్రకారం ఆలయం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య , ఆలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాతలు కు స్వామి వారి మెమెంటో తో సన్మానం చేసి ఆశీర్వాదం అందజేసారు.

ఇట్టి కార్యక్రమం లో ఆలయం ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, మాదారపు, లక్ష్మయ్య, బొమ్మిరెడ్డి సమ్మిరెడ్డి, కొడారు శ్రీనివాసరావు, కట్టెకోల చంద్రయ్య, గోపయ్య, వీరభద్రం, సుశీల,, లక్ష్మీ, రోజా భవానీ, లక్ష్మీ ,లావణ్య మంగమ్మ పద్మ, మరియు గ్రామం పెద్దలు, భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# సినిమా



## అక్కినేని అఖిల్ మిస్ అయ్యాడు.. నాని బ్లాక్ బస్టర్ కొట్టాడు.

సినిమా ఇండస్ట్రీలో అక్కినేని వారసత్వాన్ని కొనసాగిస్తూ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అఖిల్. మనంలో ఓ స్పెషల్ రోల్ లో నటించినప్పటికీ హలో సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. సినిమా నిరాశపర్చినప్పటికీ డ్యాన్స్ లు, ఫైట్స్ తో ఆకట్టుకున్నాడు. ఆ తర్వాత చేసిన మిస్టర్ మజ్ను కూడా కమర్షియల్ గా వర్కవుట్ అవ్వలేదు. అయితే బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వచ్చిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్ లర్ తో ఓ మోస్తరు హిట్ అందుకున్నాడు అఖిల్. కానీ భారీ అంచనాల మధ్య రిలీజైన ఏజెంట్ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా ఫెయిల్ అయ్యింది. 2023లో ఈ సినిమా రిలీజ్ కాగా ఇప్పటివరకు అఖిల్ నుంచి మరో మూవీ రాలేదు. ప్రస్తుతం లెనిన్ అనే ఓ సినిమాలో నటిస్తున్నాడీ అక్కినేని అందగాడు. ఈ సినిమాతోనైనా అయ్యగారు హిట్ కొట్టాలని అభిమానులు గట్టిగా కోరుకుంటున్నారు. కకాగా సినిమా కథల విషయంలో కూడా అక్కినేని అఖిల్ కొన్ని తప్పటడుగులు వేస్తున్నాడని సినిమా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే గతంలో తన దాకా వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ సినిమాలను అఖిల్ అనవసరంగా వదులుకున్నాడట. ఆ సినిమాలను చేసిన ఇతర హీరోలు చేసి బ్లాక్ బస్టర్స్ అందుకున్నారు. స్టార్ హీరోలుగా క్రేజ్ అందుకున్నారు.అఖిల్ వదులుకున్న సినిమాల్లో ఒకటి నాని హీరోగా వచ్చిన దసరా సినిమా కాగా. ఈ కథ మొదట అఖిల్ దగ్గరికే వచ్చిందట. అయితే వివిధ కారణాలతో అక్కినేని హీరో దసరా సినిమాను వదులుకున్నాడట. కట్ చేస్తే ఈ సినిమాతోనే నాని బ్లాక్ బస్టర్ కొట్టాడు. ఈ మూవీ ఏకంగా వంద కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది.ఇక అఖిల్ మిస్ చేసుకున్న మరో సినిమా క. కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈ మిస్టరీ థ్రిల్లర్ మూవీ కూడా మొదట అక్కనేని హీరో దగ్గరికే వచ్చిందట. కానీ పెద్దగా ఇంట్రెస్ట్ చూపలేదట. కట్ చేస్తే.. ఈ సినిమా కూడా 50 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. కిరణ్ అబ్బవరం కు బ్లాక్ బస్టర్ ఇచ్చింది. ఒక వేళ అఖిల్ ఈ రెండు సినిమాలు చేసి ఉంటే అతని కెరీర్ ఫుల్ స్పీడ్ లో ఉండేదేమోనని పిస్తుంది.

ఇక లెనిన్ సినిమా విషయానికి వస్తే.. ఇందులో మొదట హీరోయిన్ గా శ్రీలీలను తీసుకున్నారు. అయితే ఇప్పుడామె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను కథానాయికగా ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.





## ఈ ఒక్క మ్యాజిక్ జ్యూస్ తాగితే చాలు.. కీళ్ల నొప్పుల నుంచి నోటి దుర్వాసన వరకు అన్నింటికి చెక్..!

నేటి ఆధునిక జీవనశైలిలో జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండటం కష్టమే. అయితే ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలంటే కూరగాయలు, పండ్ల వినియోగాన్ని పెంచడం చాలా ముఖ్యం. అలాంటి ఆరోగ్యకరమైన వాటిలో బీట్‌రూట్ రసం ఒకటి. తాగడానికి రుచికరంగా ఉండే ఈ జ్యూస్‌కు ఎన్నో వ్యాధులను నయం చేసే శక్తి ఉంది. బీట్‌రూట్ తినడానికి వెనుకాడే వారు కూడా ఈ జ్యూస్‌ను సులభంగా తయారు చేసుకుని, ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.బీట్‌రూట్ జ్యూస్ యొక్క అద్భుత ప్రయోజనాలు బీట్‌రూట్ రసం వివిధ రకాలుగా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా ఈ జ్యూస్ వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ చూడండి:

రక్తపోటు నియంత్రణ: గర్భధారణ సమయంలో అధిక రక్తపోటు ఉన్న మహిళలకు బీట్‌రూట్ రసం చాలా సహాయపడుతుంది. రోజుకు రెండుసార్లు 100 మి.లీ రసం తీసుకోవడం వల్ల తల్లికి, బిడ్డకు మంచి ఆరోగ్యం లభిస్తుంది.గుండె %-% రక్త ప్రసరణ: ఈ రసం రక్త ప్రసరణ, సరఫరాకు అత్యంత మంచిది. వారం పాటు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుంది. క్రీడాకారులు కూడా దీనిని తీసుకోవడం ఉత్తమం.

కాలేయ శుద్ధి: బీట్‌రూట్ రసం కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. కాలేయం ఓవర్‌లోడ్ అయినప్పుడు శరీరం లేదా నోటి నుండి దుర్వాసన వస్తుంది. అలాంటి వారు ఒక నెల పాటు ఈ రసాన్ని తాగడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది.

కీళ్ల నొప్పుల ఉపశమనం: ఆర్థరైటిస్, రుమాటిజం, కీళ్ల నొప్పులతో బాధపడేవారు వారం పాటు క్రమం తప్పకుండా ఈ రసం తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.

జీర్ణక్రియ సమస్యలు: దీర్ఘకాలంగా మలబద్ధకం లేదా అజీర్ణంతో బాధపడుతున్న వారికి బీట్‌రూట్ రసం చాలా మంచిది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఈ సమస్యల నుండి బయటపడవచ్చు.

రక్తహీనత, చర్మ కాంతి: బీట్‌రూట్ రసం రక్తహీనతను నయం చేయడంలో సహాయపడుతుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చర్మ కాంతి కూడా పెరుగుతుంది.

రోగనిరోధక శక్తి : ఇందులో విటమిన్ సి, జింక్, ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి.

బీట్‌రూట్ జ్యూస్ ఎలా తయారు చేయాలి..?

ముందుగా బీట్‌రూట్ తొక్క తీసి శుభ్రంగా కడగాలి.

దానికి క్యారెట్ లేదా నారింజ వంటి ఇతర పండ్లను జోడించండి.

మీకు కావాలంటే కొంచెం తేనె కలిపి మిక్సీలో మెత్తగా రుబ్బి రసం తయారు చేసుకోండి.

తరచుగా తాగాలనుకుంటే, మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే, మీ దైనందిన ఆహారంలో ఈ శక్తివంతమైన బీట్‌రూట్ రసాన్ని చేర్చుకోవడం చాలా మంచిది.



## అమ్మ బాబోయ్.. గుడ్డు అంత డేంజరా

గుడ్లు అంటే శక్తికి, పోషకాలకు కేరాఫ్ అడ్రస్ అని అంటారు. చౌకగా లభించడం, శరీర బలాన్ని పెంచడం వంటి కారణాల వల్ల చాలా మంది ప్రతిరోజూ గుడ్లు తింటారు. అటు డాక్టర్లు సైతం రోజూ గుడ్డు తినమని చెబుతారు. అయితే గుడ్లు తినే వారికి షాకింగ్ కలిగించే వార్త ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. నెట్‌వర్క్‌లో ప్రచురించిన ఒక కొత్త అధ్యయనం గుడ్డు వినియోగంపై సంచలన విషయాన్ని వెల్లడించింది. దీంతో చాలా మందిలో ఆందోళన మొదలైంది.

కొత్త అధ్యయనంలో ఏముంది..?

నార్త్‌వెస్టర్న్ విశ్వవిద్యాలయం పరిశోధకులు 29,615 మందిపై అధ్యయనం చేశారు. ఈ నివేదిక ప్రకారం.. ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల గుండె జబ్బులు, మరణ ప్రమాదం పెరుగుతుందని పరిశోధకులు తెలిపారు. ప్రతిరోజూ సగం గుడ్డు తినడం వల్ల 17.5 ఏళ్ల కాలంలో గుండె జబ్బుల ప్రమాదం 6 శాతం, మరణ ప్రమాదం 8 శాతం పెరుగుతుందని తేలింది. గుడ్లలోని కొలెస్ట్రాల్ దీనికి ప్రధాన కారణమని పరిశోధకులు చెబుతున్నారు.

ఒక గుడ్డులో ఎంత కొలెస్ట్రాల్..?

పరిశోధనలో భాగంగా పాల్గొన్న వ్యక్తులు ఎన్ని గుడ్లు తిన్నారు.. ఎలాంటి ఆహారం తీసుకున్నారు.. ఎంత వ్యాయామం చేశారు.. వంటి వివరాలను సేకరించారు. వారి ఆహారాన్ని 17.5 ఏళ్లు పర్యవేక్షించిన తర్వాత ఈ ఫలితాలు వచ్చాయి. ఒక గుడ్డులో సుమారుగా 186 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుందని వెల్లడైంది. ఆహారం ద్వారా తీసుకునే ప్రతి 300 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ వల్ల గుండె జబ్బుల ప్రమాదం 17 శాతం, మరణ ప్రమాదం 18 శాతం పెరుగుతుందని నివేదిక స్పష్టం చేసింది. గుడ్లలోని ఈ కొలెస్ట్రాల్ శరీరానికి హానికరం అని, అందుకే ఈ వ్యక్తులలో గుండె జబ్బుల ప్రమాదం పెరిగిందని పరిశోధకులు తెలిపారు.

నిపుణులు ఏమంటున్నారు..?

గుడ్లు నిజంగా మంచి శక్తి వనరు అయినప్పటికీ తాజా అధ్యయనం గుడ్లలోని కొలెస్ట్రాల్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. అందువల్ల ప్రతిరోజూ గుడ్లు తినేవారు దాని పరిమాణాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని సూచించబడింది. అలాగే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కేవలం గుడ్లనే కాకుండా మొత్తం ఆహారం, తీసుకునే వ్యాయామం వంటి ఇతర జీవనశైలి అంశాలపై కూడా శ్రద్ధ వహించడం ముఖ్యమని నిపుణులు తెలియజేశారు.

## 4 రోజుల మ్యాచ్‌లు ఆడుతుంటే, వన్డేలు ఆడలేనా..?: సెలెక్టర్లను ఏకిపారేసిన టీమిండియా పేసర్

భారత సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ, ఆస్ట్రేలియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు తనను ఎంపిక చేయకపోవడంపై బీసీసీఐ సెలెక్టర్లపై పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశాడు. తన ఫిట్‌నెస్‌పై వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, తాను రంజీ ట్రోఫీలో నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడటానికి సిద్ధంగా ఉన్నప్పుడు, 50 ఓవర్ల వన్డే మ్యాచ్‌లు ఆడటంలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశాడు.గాయాలతో సతమతమవుతున్న షమీ, 2023 ప్రపంచకప్ ఫైనల్ తర్వాత భారత జట్టుకు దూరమయ్యాడు. చీలమండ గాయానికి శస్త్రచికిత్స చేయించుకుని, జాతీయ క్రికెట్ అకాడమీ లో పునరావాసం పొందాడు. ఇటీవలే దులీప్ ట్రోఫీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్నాడు. అయినప్పటికీ, ఆస్ట్రేలియాతో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్‌లకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ అతడిని పరిగణనలోకి తీసుకోలేదు.

బెంగాల్ తరఫున ఉత్తరాఖండ్‌తో జరగనున్న రంజీ ట్రోఫీ ప్రారంభ మ్యాచ్‌కు ముందు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, షమీ తన ఆవేదనను వ్యక్తం చేశాడు. “సెలెక్షన్ నా చేతుల్లో లేదు. ఒకవేళ నాలో ఫిట్‌నెస్ సమస్య ఉంటే, నేను ఇక్కడ బెంగాల్ తరఫున ఆడేందుకు సిద్ధంగా ఉండేవాడిని కాదు,” అని అన్నాడు. “ఈ విషయంపై నేను మాట్లాడి వివాదం సృష్టించదలుచుకోలేదు. కానీ, నేను నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడగలిగినప్పుడు, 50 ఓవర్ల క్రికెట్ కూడా ఆడగలను,” అని తన సామర్థ్యంపై నమ్మకాన్ని వ్యక్తం చేశాడు.తన ఫిట్‌నెస్ గురించి సెలెక్టర్లకు నివేదికలు ఇవ్వడం తన బాధ్యత కాదని షమీ తేల్చి చెప్పాడు. “నా ఫిట్‌నెస్‌పై అప్‌డేట్ ఇవ్వడం నా బాధ్యత కాదు. నా పని ఎన్‌సీఏకి వెళ్లి, సిద్ధమై, మ్యాచ్‌లు ఆడటమే. వారికి ఎవరు అప్‌డేట్ ఇస్తున్నారు, ఎవరు ఇవ్వడం లేదు అనేది వారి విషయం,” అని ఘాటుగా వ్యాఖ్యానించాడు.

చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, షమీ ఫిట్‌నెస్‌పై తమకు ఎలాంటి సమాచారం లేదని గతంలో పేర్కొనడం గమనార్హం. అయితే, షమీ దేశవాళీ క్రికెట్‌లో తన ప్రదర్శన ద్వారానే సమాధానం చెప్పాలని నిర్ణయించుకున్నాడు.

జట్టు ఎంపిక తన చేతుల్లో లేకపోయినా, దేశం కోసం అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి



తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని షమీ తెలిపాడు. “దేశం కోసం అత్యుత్తమ ఆటగాళ్లను ఎంపిక చేయాలి. దేశం గెలవడం ముఖ్యం. మనమందరం సంతోషంగా ఉండాలి,” అని అన్నాడు.

గాయం నుంచి కోలుకున్న తర్వాత బలమైన పునరాగమనం చేయాలని తాను భావిస్తున్నానని, సెలెక్టర్లు ఎప్పుడు పిలిచినా తాను సిద్ధంగా ఉంటానని షమీ స్పష్టం చేశాడు. రంజీ ట్రోఫీలో తన ప్రదర్శన ద్వారా సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించి, తిరిగి భారత జట్టులో చోటు దక్కించుకోవాలని షమీ పట్టుదలగా ఉన్నాడు.

## టీమిండియాతో సిరీస్‌కు ముందే ఆసీస్‌కు బిగ్ షాక్.

ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ ఆడమ్ జంపా, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ జోష్ ఇంగ్లిస్ భారత్‌తో జరిగే తొలి వన్డేలో ఆడరు. క్రికెట్ ఆస్ట్రేలియా తొలి మ్యాచ్ నుంచి ఇద్దరు ఆటగాళ్లను ఉపసంహరించుకుంది. వారి స్థానంలో ఎడమచేతి వాటం స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్, వికెట్ కీపర్ జోష్ ఫిలిప్‌లను జట్టులోకి తీసుకున్నారు. జంపా తండ్రి కాబోతున్నాడు. జంపా రెండోసారి తండ్రి కాబోతున్నాడని నివేదించింది. అందుకే ఆయన పితృత్వ సెలవు తీసుకున్నారు. జంపా భార్య హ్యారియెట్ పామర్ 2022లో ఒక కొడుకుకు జన్మనిచ్చింది. ఆమె తల్లి కావడం ఇది రెండోసారి. 2021లో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. తన బిడ్డ పుట్టే వరకు నార్తర్న్ న్యూ సౌత్ వేల్స్‌లోని తన ఇంట్లోనే ఉండాలని కోరుకుంటున్నట్లు జాంపా కి చెప్పాడు. అయితే, మిగిలిన రెండు వన్డేలకు జంపా తిరిగి రావచ్చు. ఎడమచేతి వాటం స్పిన్నర్ మాథ్యూ కుహ్నెమాన్ మొదటి వన్డేలో అతని స్థానంలో ఆడతాడు. అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కించుకుంటే, మూడేళ్ల తర్వాత స్వదేశంలో అతనికి ఇది మొదటి వన్డే అవుతుంది. గాయం కారణంగా ఇంగ్లిస్ ఔట్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ జోష్ ఇంగ్లిస్ గాయం కారణంగా మొదటి రెండు వన్డేలు ఆడలేడు. అతను హామ్ స్ట్రింగ్ స్ట్రెయిన్‌తో బాధపడుతున్నాడు. అతని స్థానంలో జోష్ ఫిలిప్ వికెట్ కీపర్‌గా కనిపిస్తాడు. రెగ్యులర్ వికెట్ కీపర్ అలెక్స్ కారీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడుతున్నందున మొదటి వన్డేలో పాల్గొనడం లేదు. కారీ రెండవ వన్డేలో తిరిగి వస్తాడు. అక్టోబర్ 25న జరిగే మూడో వన్డేకు ఇంగ్లిస్ తిరిగి వస్తాడని %జూా% ఆస్ట్రేలియా ఆశిస్తోంది. అతను జట్టుకు మొదటి ఎంపిక వికెట్ కీపర్, కారీ బ్యాకప్ వికెట్ కీపర్‌గా వ్యవహరిస్తున్నాడు. గాయం కారణంగా సెప్టెంబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన 20 సిరీస్‌కు కూడా ఇంగ్లిస్ దూరమయ్యాడు. కుడిచేతి వాటం వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ జోష్ ఫిలిప్ నాలుగు సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియా తరఫున వన్డేలు ఆడనున్నాడు . అతను చివరిసారిగా 2021లో వెస్టిండీస్‌పై వన్డే ఆడాడు. అదే సిరీస్‌లో వన్డేల్లో కూడా అరంగేట్రం చేశాడు. అతను జట్టు తరఫున 12 టీ20లు ఆడాడు. కానీ అతని చివరి మ్యాచ్ 2023లో జరిగింది. అతను రెండేళ్ల తర్వాత ఆస్ట్రేలియా తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడనున్నాడు.

మిగిలిన రెండు వన్డేలు అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. భారత్, ఆస్ట్రేలియా మూడు వన్డేలు, ఐదు టీ20 ఐల సిరీస్ ఆడతాయి. మూడు వన్డేలు అక్టోబర్ 19, 23, 25 తేదీలలో పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. టీ20 ఐలు అక్టోబర్ 29, నవంబర్ 8 మధ్య ఐదు వేర్వేరు వేదికలలో జరుగుతాయి.

ఆస్ట్రేలియా జట్టు: మిచెల్ మార్ష్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, మిచెల్ ఓవెన్, మాట్ రెన్షా, మాథ్యూ షార్ట్, కూపర్ కొన్నోలీ, కామెరాన్ గ్రీన్, జేవియర్ బార్ట్‌లెట్, బెన్ డ్వార్షిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్.

చివరి 2 వన్డేలకు: జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), అలెక్స్ కారీ (వికెట్ కీపర్), ఆడమ్ జంపా.

మొదటి వన్డే కోసం: జోష్ ఫిలిప్ (కీపర్), మాథ్యూ కుహ్నెమాన్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..